18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
బుధవారం | 27 నవంబర్ 2024 | పేజీలు 12

## స్వర్ణముఖి హారతులు వైభవంగా నిర్వహించాలి : ఈఓ బాపిరెడ్డి

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 30వ తేదీన జరగబోవు స్వర్ణముఖి నది హారతులు గురించి దేవస్థానం వివిధ శాఖలు అధికారులు, ఇరిగేషన్, ఫైర్ శాఖ, మున్సిపాలిటీ అధికారులతో మంగళవారం పరిపాలన భవనంలో సమావేశంహాల్‌లో దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించరు. స్వర్ణముఖి నదిహారతులు ఎటువంటి ఇబ్బంది కలగకుండా భక్తులు అందరూ స్వర్ణముఖి నది హారతులు వీక్షించే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. అనంతరం



స్వర్ణముఖి నది తీరంలో జరగబోవు స్వర్ణముఖి నది హారతులు ఏర్పాట్లను దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్య నిర్వహణాధికారి టి.బాపిరెడ్డి, డిప్యూటీ ఈ.ఓ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఏఈఓ లోకేష్‌రెడ్డి, ఈఈ మురళీధర్. ఆలయ అధికారులు. సిబ్బంది పాల్గొన్నారు.

## చంపేస్తున్న స్ట్రీట్ ఫుడ్

### కన్నెత్తి చూడని ఫుడ్ సేఫ్టీ అధికారులు



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** ఈరోజులో ఎక్కడపడితే అక్కడ, ఏదిపడితే అది.. లాగించేస్తున్నాం.. చిన్నా పెద్ద అనే తేడా లేకుండా ఇష్టమైన స్నాక్స్‌ను ఆరగించేస్తున్నాం.. అయితే.. స్ట్రీట్ ఫుడ్స్ తినడం వల్ల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని హెచ్చరిస్తున్నారు డాక్టర్లు. హైదరాబాద్‌లో ఓ మహిళ తనకు ఇష్టమైన మోమోస్ తిని ప్రాణం పోగొట్టుకుంది. అంతకు ముందు షవర్మా తిని చాలా మంది అస్వస్థతకు గురయ్యారు. భారత దేశంలో కొన్ని రాష్ట్రాలు పానీపూరిపై పలు ఆంక్షలు విధించాయి. ఇందులో భాగంగా తమిళనాడు రాష్ట్రంలో కూడ పానీపూరి వ్యాపారస్తులుపై చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. తిరుపతి జిల్లా సూళ్లూరు పేట పట్టణంలో పుట్ట గొడుగుల్లా పానీపూరి బండ్లు పుట్టుకొస్తున్నాయి. అసలే పేటలో తాగు నీరు మాత్రం పట్టణ ప్రజలు కొని తాగడం అలవాటు అయితే పానీపూరీ

మిగతా 2లో

## అభివృద్ధిబాటలో కుప్పం మున్సిపాలిటీ

- డోర్ టు డోర్ చెత్త సేకరణ
- ముఖ్యమంత్రి ఆలోచనలను ఆచరణలో పెడుతున్న కమిషనర్ శ్రీనివాసురావు
- కమిషనర్ ఆధ్వర్యంలో క్లీన్ కుప్పం, గ్రీన్ కుప్పం
- దేశానికి ఆదర్శంగా మారనున్న కుప్పం మున్సిపాలిటీ
- శభాష్ కమిషనర్ అంటున్న పట్టణ ప్రజలు





**కుప్పం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గకేంద్రమైన కుప్పం మున్సిపాలిటీ దేశానికే ఆదర్శంగా నిలిచేందుకు అడుగులు వేస్తుంది. దీనికి తోడు కొత్తగా వచ్చిన కమిషనర్ శ్రీనివాసులు వినూతనంగా కార్యక్రమాలు చేపడుతుండడంతో దేశానికే కుప్పం మున్సిపాలిటీ ఆదర్శం కానుంది.

**దేశానికి ఆదర్శంగా మారనున్న కుప్పం మున్సిపాలిటీ...** దేశానికి ఆదర్శంగా కుప్ప మున్సిపాలిటీని తీర్చిదిద్దాలనే ముఖ్యమంత్రి కళ నెరవేర నుంది. అందుకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం రాగానే అడుగులు పడుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 40 సంవత్సరాలుగా ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన కుప్పం మున్సిపాలిటీని దేశానికే ఆదర్శంగా చేయాలని కృత నిశ్చయంతో ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐదు సంవత్సరాలు కుప్పంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. జూన్ 14న కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో చంద్రబాబు మరల కుప్పంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఎలాగైనా కుప్పంలో దేశానికి ఆదర్శంగా కుప్పం మునిసిపాలిటీని తీసుకు రావాలనే ఉద్దేశ్యంతో పనులు చేపడుతున్నారు. ఇందుకు అనుగుణంగానే కమిషనర్ శ్రీనివాసరావును కొత్తగా నియమించారు. ఆయన చంద్ర బాబు ఆశయ సాధనకు 24 గంటలు పనిచేస్తూ

మిగతా 2లో

## జిల్లాలో 28 వరకు భారీ వర్షాలు కురువనున్నాయి

### జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం వల్ల తిరుపతి జిల్లాలో ఈనెల 26 నుండి 28 వరకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురవనున్నాయని, జిల్లా యంత్రాంగం అంతా కూడా ఎటువంటి ఆస్తి నష్టం, మానవ, పశు ప్రాణ నష్టం జరగకుండా అన్ని రకాల చర్యలు చేపట్టి ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల వాయుగుండం బలపడి ఈ నెల 26 నుండి 28 వరకు జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురవ నున్నాయని భారత వాతావరణ శాఖ ఇచ్చిన అలెర్ట్ సమాచారం మేరకు జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి చెపట్టాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాబోయే రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ సూచనలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కేంద్రంలో, డివిజన్, మండల కేంద్రాల్లో కంట్రోల్ రూంలు ఏర్పాటు కొనసాగించాలని, సంబంధిత అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో, పట్టణాలలో పర్యటించి డ్రెయిన్లు ఎక్కడైనా బ్లాక్

మిగతా 2లో

## ప్రపంచ రికార్డ్ సాధించిన ఈప్యాక్ ప్రిఫ్యాబ్ పరిశ్రమ

### 150 గంటల్లో పరిశ్రమ నిర్మాణం

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** ప్రపంచం అవాక్కయ్యేవిదంగా ఈప్యాక్ ప్రిఫ్యాబ్ పరిశ్రమ వారు 150 గంటల సమయంలో లక్షా 50వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో పరిశ్రమను నిర్మించి ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నారు , ఇది ఎక్కడో కాదు ఉమ్మడి నెల్లూరు జిల్లా లోని తడ మండలంలో ఉన్న మాంబట్టు సెజ్ లో ఈ పరిశ్రమ నిర్మాణం జరిగింది. 150 గంటల సమయంలో నిర్మించిన పరిశ్రమ భవాన్ని మంగళవారం ఈప్యాక్ ప్రిఫ్యాబ్ మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ సింఘానియా మరియు ఎక్సిక్యూట్ డైరెక్టర్ నికెల్ గోత్ర చేతులు మీదుగా రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. అనంతరం 150 గంటల సమయంలో లక్షా 50 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో పరిశ్రమను పూర్తి చేసి ప్రపంచ రికార్డు సాధించినందుకు అమెరికాకుచెందిన గోల్డెన్ బుక్ అఫ్ రికార్డ్స్ వారు ఎండి సంజయ్ సింఘానియాకు ప్రపంచ రికార్డు సాధించి




నట్లు/సర్టిఫికేట్‌ను అందజేశారు. గోల్డెన్ బుక్ అఫ్ రికార్డ్స్ ప్రతినిధి మనీష్ విష్ణు చేతులు మీదుగా వరల్డ్ రికార్డు సర్టిఫికేట్‌ను అందుకున్నారు. సమావేశంలో ఎండీ సంజయ్

మిగతా 2లో

# చంపేస్తున్న స్ట్రీట్ ఫుడ్

(మొదటిపేజీ తరువాయి)

తయారీకి అందులోకి ఉపయోగించే చింతపండు పులుసు తయారీకి ఉపయోగించే నీరు మాత్రం కలుషితం. పానీపూరి.. బహుశా దీన్ని ఇష్టపడని వారు ఉండ రేమో.. సాయంత్రం అయ్యిందంటే చాలు.. కొందరు పానీపూరి బండి వద్ద క్యూ కట్టేస్తుం టారు. చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా అందరూ అమితంగా ఇష్టపడే పానీ పూరి.. స్ట్రీట్ ఫుడ్ ' అత్యంత ప్రమాదకరమైనది అని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇందులో డేంజరస్ బ్యాక్టీరియాతో పాటు రసాయనాలు కూడా ఉంటాయని అంటున్నారు. అంతేకాదు పానీపూరి లో ఉపయోగించే వడకట్టని నీరు వల్ల కలరా 'బారిన పడే అవకాశం ఉందని అంటున్నారు. కొన్నిసార్లు మసాలా నీటిలో ఉపయోగించే సింథటిక్ రంగులు కూడా మన ఆరోగ్యంపై పెను ప్రభావం చూపిస్తాయి. పానీపూరి వల్ల గుండె జబ్బులు, ఇమ్యూనిటీ డిజార్డర్స్ వంటి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

## ఉపాధ్యాయుల శిక్షణను సందర్శించిన విజయరామరాజు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులకు, ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ విజయరామరాజు సందర్శించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా మంగళ వారం వెరిటాస్ సైనిక్ స్కూల్లో నిర్వహిస్తున్న



లీడర్‌షిప్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను ఆయన సందర్శించి టైమింగ్ ప్రోగ్రాం పై మాట్లాడారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఈనెల 30వరకు కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ప్రాంతీయ ఉప సంచాలకులు, జిల్లా విద్యాశాఖ అధికారి కే.వెంకట నాగేంద్ర కుమార్, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## నగర పాలక స్టాండింగ్ కమిటీ సమావేశం

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సమావేశం



మంగళవారం సాయంత్రం నగర పాలక కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగింది. మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి.నరసింహ ప్రసాద్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, కె.నిర్మల, ఆర్.శశికుమార్, ఎస్.సుష్మా, కె.అశోక్‌లు పాల్గొన్నారు. అజెండా అంశా లపై చర్చించి ఆమోదించారు. అజెండా అంశాలైన.. 9వ వార్డు ఆఫీసర్స్ లేన్‌లో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి అంచనా రూ.12.80 లక్షలను సాధారణ నిధుల నుంచి వ్యయం చేయ డానికి, 7వ వార్డు పరిధిలోని బాపూజీ నగర్ స్ట్రీట్ నందు రూ.14.80 లక్షలు, 9వ వార్డు నలంద నగర్ నందు రూ.16.20 లక్షలు, మైత్రి నగర్లో రూ.26.10 లక్షలను సీసీ రోడ్ల నిర్మాణానికి 2024- 25 సాధారణ నిధుల నుండి వ్యయం చేయడానికి ఆమోదించారు. నగరంలో వివిధ ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా కోసం నవంబర్ 2024 నుండి ఫిబ్రవరి 2025 వరకు రూ.39.90 లక్షలు వ్యయం చేయుటకు స్టాండింగ్ కమిటీ వారు ఆమోదించారు. సమావేశంలో సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, ఎంఈ వెంకటరామి రెడ్డి, మేనేజర్ గోపాలకృష్ణ వర్మ, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## పరిశోధనలు అందరికీ అందుబాటులోకి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** శాస్త్ర పరిశోధనలు అందరికీ అందుబాటులోకి రావాలని శ్రీ పద్మావతి మహిళ విశ్వవిద్యాలయ ఫార్మకా లజీ ప్రొఫెసర్ సంత్రాణి ఠాకూర్ తెలిపారు. రామచంద్రాపురం మండలంలోని వెంకట రామపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల జేఎన్‌టీ యూనివర్సిటీ అనంతపురం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఫ్యాక్టరీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో రెండో



రోజున వక్తగా హాజరయ్యారు. తిరుపతి ఐ సర్ ప్రొఫెసర్ అంబరీష్ సక్సెనా మాట్లాడుతూ సాంకేతికను అంది పుచ్చుకోవడంలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ నిరంజన్ బాబు, వివిధ కళాశాలల అధ్యాపకులు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసన్నరాజు, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ జ్యోతి, బసిని పాల్గొన్నారు.

## భావితరాలకు రాజ్యాంగం దిక్సూచి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం సామాజిక సమరసతా వేదిక అధ్యక్షులు పసల వీరాస్వామి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండ్ కూడలి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వందన సమర్పణ చేయడం జరిగింది. అధ్యక్షులు పసల వీరాస్వామి మాట్లాడుతూ భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను అందులో ఉన్న విధి విధానాలను గురించి విద్యార్థులకు వివరించారు. ప్రాంత ఉపాధ్యక్షులు అంజూరు బాలసుబ్రమణ్యం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత విశేషాలను ఆయన ఆశయాలను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక సభ్యులు. ప్రాంత ఉపాధ్యక్షులు అంజూరు బాలసుబ్రమణ్యం. అధ్యక్షులు పసల వీరాస్వామి. సంయోజక్ చంద్రశేఖర్. సురేష్. మాజీ



సైనికులు పులి శ్రీకాంత్, యశ్వంత్. రామచంద్ర, స్వామి వివేకానంద పాఠశాల విద్యార్థులు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు సాధనకు అనుగుణంగా నడుచు కుంటామని ప్రమాణం చేశారు.

# అభివృద్ధి బాటలో కుప్పం మున్సిపాలిటీ

(మొదటిపేజీ తరువాయి)

పనులు చక చక చేపడుతున్నారు. దీంతో త్వరలో దేశానికి ఆదర్శంగా కుప్పం మున్సిపాలిటీ కానుంది.

**వినూతనంగా పనులు:-** చంద్రబాబు నాయుడు కుప్పం మున్సిపాలిటీని ఆదర్శంగా చేయాలని ఆలోచనలో భాగంగా కమిషనర్ శ్రీనివాసరావును కుప్పం తెచ్చారు. ఈయన 24 గంటలు పనిచేస్తూ అందుకు అనుగుణం గా సాగుతున్నారు. డ్రైనేజీల నిర్మాణం, రాజు కాలువలు క్లీనింగ్,జంగల్ క్లియరెన్స్ పనులు, ఇంటి వద్దకే చెత్తసేకరణ, రోడ్డుకు ఇరువైపు లా చెట్లు నాటడం, ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు.. సుజల తాగునీరు అందిస్తూ ఇప్పటికే కుప్పానికి ఒక రూపు తెచ్చారు. మరింత వేగంగా పనులు చేపడుతున్నారు. ఎక్కడ రోడ్డు అవసరమైన పారిశుధ్యం పనులు చేపట్టాలన్న తమ దృష్టికి రాగానే కమిషనర్ గంటల వ్యవధిలో స్పందిస్తూ సమస్యలను పరిష్కరిస్తున్నారు. దీంతో "శభాష్ కమిషనర్ అంటూ" కుప్పం జనం ఆయన్ను పొగడ్తలతో ముంచేత్తున్నారు.

**కమిషనర్ ఆధ్వర్యంలో క్లీన్ కుప్పం, గ్రీన్ కుప్పం:-** నూతన కమిషనర్ శ్రీనివాసరావు రావడంతో కుప్పం మున్సిపాలిటీ రూపు రేకలు మారింది. ప్రధానంగా క్లీన్ కుప్పం, గ్రీన్ కుప్పం వంటి కార్యక్రమాలు చేపడుతూ అందరి వద్ద మన్ననలు పొందుతున్నారు. క్లీన్ కుప్పంలో భాగంగా ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వారి కార్మికులు చెత్త సేకరించి రోడ్డు పై



చెత్త పడకుండా పర్యవేక్షిస్తున్నారు. ఇందుకు గాను కార్మికులను రెట్టింపు చేసుకొని ముందుకు సాగుతున్నారు. ట్రాక్టర్లను సైతం అదనంగా తీసుకొని ఎప్పటికప్పుడు తొలగిస్తు న్నారు. రాత్రిపూట పారిశుద్ధ్యం పనులు చేపట్టేందుకు 25 మంది కార్మికులను,పగలు పూట పారిశుద్ధ్యం పనులు చేపట్టేందుకు 75 మంది మొత్తము 100 మందికి పైగా పారిశు ద్ధ్య కార్మికులను తీసుకొని రోడ్డలను అద్దం గా చేస్తున్నారు. గ్రీన్ కుప్పంలో భాగంగా పట్టణంలోని ప్రతి వీధికి ఇరువైపులా చెట్లు నాటి పెంచే కార్యక్రమాన్ని చేపట్టారు. రహ దారుల మధ్యన డివైడర్లను అందంగా మార్చేందుకు చెట్లును నాటి వాటిని అందం గా తీర్చిదిద్దుతున్నారు. డివైడర్లలో బటర్ ఫ్లై లైట్లు,రోప్ లైట్స్,సెంట్రల్ లైటింగ్ లు అమర్చి రాత్రిపూట పట్టణాన్ని సుందరంగా తయారు చేస్తున్నారు.

**30లక్షలు ఖర్చు పెట్టి అన్నా క్యాంటీన్‌ను ఆధునీకరించారు...** కుప్పం పట్టణంలోని అన్నా క్యాంటీన్‌ను 30లక్షలతో ఆధునికరించి పేదలు నిత్యం అన్నం తినేందుకు అనుగుణం గా సుందరంగా తీర్చిదిద్దారు. దీంతో ఉదయం మధ్యాహ్నం పేదలు ఇక్కడ భోజనం చేసి సేద తీరుతున్నారు.నిత్యం అన్నా క్యాంటీన్‌లో పారిశుద్ధ్యం చేపడుతూ జనానికి ఇబ్బందులు రాకుండా చూస్తు న్నారు. వారికి స్వచ్ఛమైన తాగునీరు ఉండేలా నిత్యం చర్యలు తీసుకుంటున్నారు.

**ప్రతి ఇంటికి శుద్ధి చేసిన స్వచ్ఛ జలాలు**

ప్రతి ఇంటికి శుద్ధి చేసిన స్వచ్ఛ జలాలు అందించాలని లక్ష్యంతో పట్టణంలో ని ప్రతి వీధిలోను సుజలా స్రవంతి ట్యాంకు లను ఏర్పాటు చేశారు. అక్కడ ఐదు రూపాయలు చెల్లించి 20 లీటర్లు శుద్ధ జలాలను తీసుకెళ్లే విధంగా రూపొందించా రు. అదేవిధంగా పట్టణంలో ఏళ్ల తరబడి పేరుకుపోయిన డ్రైనేజీలను వెలికి తీయించి శుభ్రపరిచారు. దీంతో ఎక్కడ మురుగు లేని రోడ్డులుగా కుప్పం తయారైంది.

**శభాష్ కమిషనర్:-** చంద్రబాబు కుప్పం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలని తీసుకువచ్చిన కమిషనర్ శ్రీనివాసరావు ప్రజల చేత శభాష్ కమిషనర్ అనిపించుకుం టున్నారు. నిద్రాహారాలు లేకుండా 24 గంటలు కుప్పం అభివృద్ధిని కాంక్షిస్తూ ముందుకు సాగుతున్నారు.ఎక్కడ చెత్తపడినా స్వయంగా ఆ ఇంటి వద్దకు వెళ్లి సున్నితంగా అవగాహన కల్పిస్తూ క్లీన్ కుప్పంగా మార్చా రు. ప్రజలు ఏ విధమైన ఇబ్బందులు వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే ఇట్లే పరిష్కరిస్తు న్నారు. చంద్రబాబు ఆశయాలకు రూపం తెస్తున్న శ్రీనివాసరావును ప్రజలు శభాష్ శ్రీనివాసరావు (కమిషనర్) అంటూ మెచ్చు కుంటూ అభినందనలు కురిపిస్తున్నారు.

# జిల్లాలో 28 వరకు భారీ వర్షాలు కురవనున్నాయి

(మొదటిపేజీ తరువాయి)

అయిన వాటిని క్లియర్ చేయ డం, ప్రజలను అప్రమత్తం చేయాలని తెలి పారు. కోస్తాతీర ప్రాంతాల్లో మత్స్యకారు లను అప్రమత్తం చేసి సముద్రంలోకి వేటకు వెళ్లకుండా పర్యవేక్షించాలన్నారు. అధికా రులందరూ 24/7 వారి ప్రధాన కార్యస్థానం నందు అందుబాటులో ఉండాలని తెలిపారు. వాతావరణ శాఖ సూచనలను దృష్టిలో ఉంచుకొని లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, వర్షాల సమయంలో చెరువులు, కాలువల వెంబడి అధికారులు పర్యటించి కరకట్టలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. కాజ్ వేలపై నీరు ప్రవహిస్తుంటే దాటడానికి అనుమ తించరాదని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పోలీస్, ఆర్ అండ్‌బి పంచాయితీ రాజ్ సంబంధిత అధికారులు చర్యలు తీసు కోవాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ఏదైనా సహాయం, సమా చారం కోసం కింది నంబర్లను సంప్రదించా లని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ కంట్రోల్ రూంనెంబర్: 0877-2236007 గూడూరు సబ్‌కలెక్టర్ కార్యాలయం-కంట్రోల్ రూం 08624-25280 సూళ్లూరుపేట ఆర్‌డిఓ కార్యాలయం-కంట్రోల్ రూం: 08623 - 295345 తిరుపతి ఆర్‌డిఓ కార్యాలయం- కంట్రోల్ రూం 7032157040 శ్రీకాళహస్తి ఆర్‌డిఓ కార్యాలయం-కంట్రోల్ రూమ్ నెం: 8555003504.

## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మాల మహానాడు మండల అధ్యక్షుడు మంజునాథ్ ఆధ్వర్యంలో మండల కమిటీ తహశీల్దారు కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో మంజునాథ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేయుటకు ప్రతిపాదనలు చేయడం దళిత జాతికి సిగ్గుచేటన్నారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ స్వలాభం కోసం మాలలను కించపరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజార కార్యదర్శి తిప్పయ్య, అమర నారాయణ, యువజన అధ్యక్షులు వెంకటేశు, సభ్యులు వేణు, దాసినంపల్లి శివప్ప, నాగరాజ, చిన్న రెడ్డప్ప, సోము, వెంకట్రామయ్య, దిన్నిపల్లె గంగాధరంలు పాల్గొన్నారు.



## తమ్మారెడ్డి శివ శంకర్‌ని కలిసిన అంజూరు చక్రధర్

**కేవిబిపురం, మేజర్‌న్యూస్:** తిరుపతి కలియుగ వెంకటేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన, ఏపీ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ కార్పొరేషన్ చైర్మన్, తమ్మారెడ్డి శివ శంకర్‌ని ఈరోజు ఉదయం తిరుపతి ఏకాంత్ బ్లిస్ హోటల్ నందు జనసేనపార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ మర్యాద పూర్వకంగా కలిసి, శ్రీకాళహస్తీశ్వర స్వామి తీర్థప్రసాదాలు అందించడం జరిగింది.

# ప్రపంచ రికార్డ్ సాధించిన ఈప్యాక్ ప్రిఫ్యాబ్ పరిశ్రమ

(మొదటిపేజీ తరువాయి)

సింఘానియా మాట్లాడుతూ ఆరు రోజుల వ్యవధిలో లక్షా 50 వేల చదరపు అడుగుల్లో పరిశ్రమ నిర్మించి ప్రపంచ రికార్డ్ సాధించడం గర్వంగా ఉందని, కార్మిక సమిష్టి కృషితో ఈ రికార్డు సొంతం చేసుకోవడం జరిగిందని, జపాన్, చైనా, అమెరికా వంటి దేశాలకు భారత్ ఏమాత్రం తీసిపోదని నిరూపించడం జరిగింద న్నారు. ఇప్పటికే ఈపరిశ్రమ ద్వారా 900 వందల మందికి ఉపాధి కల్పించడం జరిగిందని భవిషత్‌లో 1200 మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పించామని, దీని కోసం 30కోట్ల రూపాయిలు ఖర్చు చేసినట్లు తెలిపారు, ప్రపంచ రికార్డు నిర్మాణంకు శ్రమించిన కార్మికుల ఆడపిల్లలను ఇంటర్మీడియట్ వరకు ఈప్యాక్ ప్రిఫ్యాబ్ పరిశ్రమ యాజమాన్యం చదివిస్తుందని ప్రకటించడం జరిగింది. ఈ పరిశ్రమలో పెద్ద పెద్ద నిర్మాణాలకు అనుకూలమైన ప్యానల్స్ తయారు చేసి నిర్మాణాలను వేగవంతగా నిర్మాణాలను ' పూర్తి చేసే విధంగా ఈప్యాక్ ప్రిఫ్యాబ్ పరిశ్రమ పనిచేస్తుందని ఈ నిర్మాణం లో పాల్గొన్న కార్మికుల పేర్లను లక్కీ డిప్పు ద్వారా తీసి విజేతకు లక్షా 50 వేల రూపాయిలు విలువ చేసే వస్తువును బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ మేనేజర్‌తో చర్చించిన బీజేపీ నాయకులు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముద్రలోన్ రుణాల పరిమితి పెంపుపై బిజెపి నాయకులు మంగళవారం ఎస్‌బిఐ మేనేజర్‌తో చర్చించారు ముద్ర రుణాల పరిమితిని కేంద్రం రూ.10లక్షల నుంచి రూ.20లక్షలకు పెంచిందని తక్షణమే అమల్లోకి వస్తుందని బ్యాంక్ మేనేజర్ తెలిపారు. సూక్ష్మ, చిన్న తరహా సంస్థల కోసం కేంద్రం ఈ స్కీమ్ను తీసుకొచ్చిందని ఇప్పటివరకు 3 రకాలుగా రూ.50వేలు, రూ.50వేలు నుంచి రూ.5లక్షలు, రూ.5-10లక్షల అందించిందని లోన్ దరఖాస్తుదారులు కనీస వయస్సు 18 సంవత్సరాలు మరియు గరిష్టంగా 65 సంవత్సరాల వయస్సు ఉన్నవారు ఏ ఆర్థిక సంస్థలో గత రుణ డిఫాల్ట్‌లు లేకుండా పొందవచ్చు. ముద్రా లోన్‌ను వ్యక్తులు, స్వయం ఉపాధి నిపుణులు, వ్యాపార యజమానులు, మహిళా పారిశ్రామికవేత్తలు, ఎంఎస్‌ఎంఈలు, వాణిజ్యం తయారీ రంగాలలో నిమగ్నమైన ఇతర వ్యాపార సంస్థలు ఈ లోన్లకు అర్హులు అన్నారు.



## పంటలు మార్పిడితో అధిక లాభాలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** పంటల మార్పిడి చేయడం వల్ల అధిక లాభాలు సాధించవచ్చని వ్యవసాయ శాఖ అధికారిని హేమలత అన్నారు. అన్నూరుగాదంకి పంచాయతీలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వ అందించే పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా భారత రాజ్యాంగ 75వ దినోత్సవం

**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోటలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవం శాఖా గ్రంథాలయం ఘనంగా నిర్వహించారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత అయినా డార్. బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞా చేశారు. అనంతరం సర్పంచ్ తనయుడు పి.యన్.నాగరాజు మాట్లాడుతూ భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి పౌరులందరికి సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచనా, భావప్రకటన, సమగ్రతను సంరక్షిస్తూ.. సౌభ్రాతృత్వాన్ని పెంపొందించాడానికి 1949 నవంబరు 26న మా రాజ్యాంగ పరిషత్తులో ఆమోదించబడి శాసనంగా రూపొందించబడిన రాజ్యాంగాన్ని మాకు మేమే సమర్పించుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వి.కోట మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పి.యన్.లక్ష్మి, పంచాయతీ ఇఓ శివశంకర్, మహిళా పోలీస్ మహేశ్వరి, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది మొహ్మద్ వహాబ్ పాల్గొన్నారు.



## నగరపాలక కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని చిత్తూరు నగరపాలక కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు. అధికారులు, ఉద్యోగులు రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా.లోకేష్, ఎంఈ వెంకట రామి రెడ్డి, ఏసీపీ నాగేంద్ర, మేనేజర్ గోపాలకృష్ణ వర్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ చిరస్మరణీయుడు... ఎంపిడిఓ

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరస్మరణీయుడని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి ప్రమీల రాణి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి వారు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి భారతీయుడు రాజ్యాంగం ప్రాముఖ్యతను తెలుసుకోవాలన్నారు. అంబేద్కర్ ఆశయాలపై అవగాహన పెంచుకోవాలి తెలిపారు. ఈ రాజ్యాంగాన్ని మనకు అందించిన డా.బి.ఆర్ అంబేద్కర్‌ను స్మరించుకొని కృతజ్ఞతలు తెలపడం మన బాధ్యతన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ ఏపిఓ దయానంద్, జూనియర్ అసిస్టెంట్ లీలామోహన్ ఉపాధిహామీ సిబ్బంది, కంప్యూటర్ సిబ్బంది పాల్గొన్నారు.



## రాజ్యాంగం పుస్తకాలు బహుకరణ అంబేద్కర్ :స్టార్ కృష్ణ

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని పాపానాయుడుపేట జడ్పీఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సునీత అధ్యక్షతన 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు అంబేద్కర్ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంబేద్కర్ స్టార్ కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్టార్ కృష్ణ మాట్లాడుతూ బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి, తన మేధా సంపత్తిని ఉపయోగించి రాజ్యాంగాన్ని రచించారన్నారు. ప్రధానోపాధ్యాయురాలు సునీత, ఉపాద్యాయులు కుమార్ నాయుడు. రాజేంద్ర, స్వప్న పాల్గొన్నారు.



## రాజ్యాంగం స్ఫూర్తితో అందరికీ సమన్యాయం అందించాలి-కమిషనర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రపంచంలోనే అత్యున్నత భారత రాజ్యాంగం మార్గదర్శకాలతో అందరికీ సమన్యాయం అందించాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఉద్యోగులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు మంగళవారం ఉదయం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో భారత రాజ్యాంగ ప్రవేశిక ఆమోద దినం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి కమిషనర్ ఎన్.మౌర్య పుష్పాంజలి ఘటించారు. అనంతరం రాజ్యాంగ ప్రవేశిక చదివి అందరితో కమిషనర్ ప్రతిజ్ఞ చేయించారు. కమిషనర్ మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తిగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని, రాజ్యాంగ మార్గదర్శకాల మేరకు అధికారులు అందరూ బాధ్యతగా పేద ప్రజలకు తమ సేవలు అందించాలన్నారు. మన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప ఆదర్శవంతమైన రాజ్యాంగమని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి అందరికీ సమన్యాయం జరిగేలా రాజ్యాంగం రూపొందించారన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 26 న "సంవిధాన్ దివస్" దేశవ్యాప్తంగా జరుపుకుంటారని, ఈ రోజున 1949లో భారత రాజ్యాంగం అంగీకరించబడి, అమలు చేసేందుకు మొదలు పెట్టారని, కానీ ఇది 1950 జనవరి 26న పూర్తిగా అమలులోకి వచ్చిందన్నారు. నాటి నుండి భారతదేశం ఒక ప్రజాస్వామ్య దేశంగా అధికారికంగా మారిందని అన్నారు. రాజ్యాంగ ప్రవేశికలోని ప్రతి పదం ఎంతో మహోన్నతమైన భావజాలాన్ని కలిగి ఉన్నదని, సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్యం, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వానికి హామీ ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు నరసింహ ఆచారి, నరేంద్ర, అనిల్ కుమార్, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, ఆర్ఓలు సేతుమాధవ్, రవి, డీసీపీ మాహాపాత్ర, సెక్రటరీ రాధిక, మేనేజర్ హాసీమ్, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డీఈలు, నగరపాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



## దోమల నియంత్రణ, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

### నగర కమిషనర్ పి.నరసింహ ప్రసాద్



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగరంలో దోమల నియంత్రణ, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రజారోగ్య విభాగం అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నగర కమిషనర్ పి.నరసింహప్రసాద్ చెప్పారు. మంగళవారం ఉదయం కమిషనర్ నగరంలో పలు ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. జానకారపల్లి వద్ద నిల్వ నీటిలో దోమలు లార్వాల నియంత్రణకు ఆయిల్ బాల్స్ వేశారు. నగరంలో దోమల నియంత్రణకు అన్ని వార్డుల పరిధిలో ఆయిల్‌బాల్స్ వేయడం, స్ప్రేయింగ్ చేయడం విస్తృతంగా చేపట్టాలన్నారు. అన్ని ప్రాంతాల్లో ఒకేసారి నియంత్రణ చర్యలు చేపట్టడం ద్వారా దోమల వృద్ధుని నియంత్రించవచ్చని, ఇందుకోసం ప్రతి వార్డు పరిధిలో నిల్వ నీటి ప్రాంతాలను గుర్తించి ఆయిల్‌బాల్స్ వేయడం, స్ప్రేయింగ్ చేయడం సత్వరం పూర్తి చేయాలన్నారు. అంతకు ముందు కమిషనర్ మిట్టూరు మస్టర్ పాయింట్‌లో పారిశుద్ధ్య కార్మికుల హాజరు నమోదు తనిఖీ చేశారు. పారిశుద్ధ్యకార్మికులు నిర్దేశించిన సమయం విధుల్లో ఉండేలా పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు, మేస్త్రీలు పరివేక్షించాలన్నారు. ప్రధాన రహదారులు, చిన్నపాటివీధులు ఉదయమే శుభ్రం చేయాలని, ఇంటింటి చెత్తసేకరణ పక్కాగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా.లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ లోకానాథం పాల్గొన్నారు.

**ఫారెస్ట్ రోడ్డు పరిశీలన...** నగర పరిధిలో మెసానిక్ మైదానం నుండి పీవీకేఎన్ కళాశాల వరకు ఉన్న రోడ్డును కమిషనర్ పంచాయతీ రాజ్ అధికారులతో కలిసి పరిశీలించారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఆదేశాల మేరకు రోడ్డు వెడల్పు పనులు చేపట్టడంపై ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. 3.2కిలోమీటర్ల పొడవైన ఈ రోడ్డును వెడల్పు చేయడం కోసం చేపట్టాల్సిన చర్యలపై పంచాయతీ రాజ్ డీఈ కృష్ణ, ఎఈ లోకేష్‌తో మాట్లాడారు.

## ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ బ్రాండ్ అంబాసిడర్‌గా నటి కీర్తి సురేష్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**



బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎడిబుల్ ఆయిల్స్ మార్కెట్‌లో అగ్రగామి, వంటనూనెల్లో అత్యుత్తమ ఎంపిక అయిన ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రముఖ నటి కీర్తి సురేష్‌ను ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేసింది. ఆమె అద్భుతమైన నటనతో దక్షిణ భారతదేశపు ప్రేక్షకులతో లోతైన అనుబంధాన్ని కలిగివుంది, భారతీయ గృహాలకు నాణ్యత, పోషణ మరియు రుచిని మిళితం చేసే విశ్వసనీయ వంట నూనెను అందించడానికి ఫియోనా యొక్క మిషన్ కు కీర్తి ప్రాతినిధ్యం వహిస్తుంది. ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ దాని అధునాతన విటోప్రొటెక్ట్ ఫార్ములాతో ప్రత్యేకంగా నిలుస్తుంది, సాధారణ పొద్దు తిరుగుడు నూనెలతో పోలిస్తే ఆహారంలో 50% వరకు ఎక్కువ విటమిన్ బదిలీని అనుమతిస్తుంది. భోజనం యొక్క పోషక విలువలను పెంచడానికి జాగ్రత్తగా రూపొందించబడింది. ఈ వినూత్న సూత్రీకరణ రోజువారీ వంటకాలు రుచికరమైనవి మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైనవిగా కూడా ఉంటాయి. ఫియోనా కుటుంబంలో చేరినందుకు తన గర్వాన్ని వ్యక్తం చేస్తూ, నటి కీర్తి సురేష్ ఇలా అన్నారు, "మెరుగైన జీవనశైలి ఎంపికలను విశ్వసించే బ్రాండ్ అయిన ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ యొక్క ముఖంగా నేను థ్రిల్ అయ్యాను. ఫియోనా యొక్క విటో ప్రొటెక్ట్ ఫార్ములా పోషకాహారం, రుచి రెండింటినీ నిర్ధారించడం ద్వారా రోజువారీ వంట కోసం ఉత్తమ ఎంపికగా చేస్తుంది. ఫియోనాతో ఈ ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నందుకు నేను సంతోషిస్తున్నాను.

ఈ భాగస్వామ్యం గురించి తన ఉత్సాహాన్ని పంచుకుంటూ, మిస్టర్ వినయ్ శ్రీవాస్తవ, వైస్ ప్రెసిడెంట్ బిజినెస్ హెడ్, బంగే ఇండియా ఇలా అన్నారు. "ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌కి బ్రాండ్ అంబాసిడర్‌గా కీర్తి సురేష్‌ని స్వాగతిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. కీర్తి యొక్క విలువలు, ఆరోగ్యకరమైన జీవనం పట్ల అంకితభావం భారతీయ గృహాలకు పోషకాహారం, నాణ్యమైన వంట పరిష్కారాలను అందించే ఫియోనా యొక్క మిషన్‌తో సజావుగా సరిపోతా యి. భారతదేశం అంతటా ఆరోగ్యం, అధిక-నాణ్యత గల వంటనూనెల కోసం ఫియోనాను అత్యుత్తమ ఎంపికగా మార్చాలనే మా లక్ష్యం ప్రేక్షకులతో ఆమెకు గల సంబంధాల ద్వారా మరింత ముందుకు సాగుతుంది.

## బంగారమ్మకు ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**

కార్వేటినగరంలో వెలసిన గ్రామదేవత బంగారమ్మ ఆలయంలో కార్తీక్ నెల రెండవ మంగళవారం ఉదయం అమ్మవారికి, పాలు, పెరుగు, తేనె, హరిద్రవం, పసుపు, కుంకుమ అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి, రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సభ్యత్వ నమోదులో నాయకులు చురుగ్గా వ్యవహరించాలి

**- డాక్టర్ పాశం సునీల్ కుమార్**



**గూడూరు, మేజర్‌న్యూస్ :** పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని నాయకులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ సూచించారు. మంగళవారం పట్టణ పరిధిలోని క్లస్టర్ 2,3,4,5 ఇంచార్జ్ లు, యూనిట్ ఇంచార్జ్ లు, బూత్ కన్వీనర్ల తో క్యాంప్ కార్యాలయం నందుసమీక్షా సమావేశం ఏర్పాటు చేసి సభ్యత్వం నమోదును వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ డాక్టర్ పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టిందని పేర్కొన్నారు. గత నెల 26వ తేది నుండి రాష్ట్రం మొత్తం తెలుగుదేశం కుటుంబ సభ్యులు సభ్యత్వం తీసుకుంటున్నారు. రాష్ట్రం మొత్తం మీద ఇప్పటి వరకు 51 లక్ష 6 వేలకు పైగా నమోదు అయ్యాయి. మన నియోజకవర్గంలో సభ్యత్వాలు చాలా మందకోడిగా జరుగుతున్నాయని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో టౌన్ పరిధిలో మరి తక్కువుగా జరుగుతున్నాయన్నారు. సభ్యత్వం పొందితే జరిగే ఉపయోగాలను వారికి వివరించి అందరికీ సభ్యత్వం నమోదు చేయించాలని అన్నారు. కావున అందరూ తప్పని సరిగా మీ బూత్ లెవెల్ నుండి సభ్యత్వాలు నమోదు చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ లు పులిమి శ్రీనివాసరావు, బిల్లు చెంచురామయ్య నిమ్మకాయల నరసింహులు, యూనిట్ ఇంచార్జ్ లు తాతపూడి ఇశ్రాయేలు కుమార్, వాటంబేటీ శివకుమార్, ఎండి అబ్దుల్ రహీమ్, అలీ హుస్సేన్, తక్కిళ్లపాటి చంద్రమౌళి, రావుల శివప్రసాద్ గౌడ్, ఆర్ ఎస్ కె సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే బొజ్జల



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ని విజయవాడ కార్యాలయంలో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మంగళవారం కలిశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి గురించి చర్చించినట్లు తెలిపారు.

## టీటీకే ప్రెస్టీజ్ నకిలీ ఉత్పత్తుల విక్రయదారులపై కఠిన చర్యలు

- ఆంధ్రప్రదేశ్ పోలీసులు దాడులు చేసి నకిలీ 'ప్రెస్టీజ్' మిక్సీ గ్రైండర్లు స్వాధీనం చేసుకున్నారు
- రాజేష్ (ఎం/ఎస్ ఆర్కే ఏజెన్సీస్ యజమాని)
- హరి (ఎం/ఎస్ శ్రావ్య సర్వీస్ సెంటర్ యజమాని)
- కృష్ణారెడ్డి (ఎం/ఎస్ కృష్ణా ఎంటర్‌ప్రైజెస్ యజమాని)
- భార్గవి (ఎం/ఎస్ ఎస్.వి.పద్మావతి యజమాని)లపై ఎఫ్ఐఆర్ నమోదు
- అసలైన 'ప్రెస్టీజ్' ఉత్పత్తులను అధికారిక డీలర్లు, ప్రెస్టీజ్ ఎక్స్‌క్లూసివ్ స్టోర్ల నుంచి కొనుగోలు చేయండి



భారతదేశంలో ప్రముఖ కిచెన్ అప్లయన్స్ బ్రాండ్ టీటీకే ప్రెస్టీజ్ లిమిటెడ్ నకిలీ 'ప్రెస్టీజ్' ఉత్పత్తుల విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకుంది. ప్రెస్టీజ్ బ్రాండ్ పేరుతో నకిలీ మిక్సీ గ్రిండర్లు విక్రయాలు జరుపుతున్నట్లు గుర్తించింది. ఎం/ఎస్ ఆర్కే ఏజెన్సీస్ యజమాని రాజేష్, ఎం/ఎస్ శ్రావ్య సర్వీస్ సెంటర్ యజమాని హరి, ఎం/ఎస్ కృష్ణా ఎంటర్‌ప్రైజెస్ యజమాని కృష్ణారెడ్డి, ఎం/ఎస్ ఎస్ వీ పద్మావతి యజమాని భార్గవి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంది. తిరుపతి బజార్ వీధిలో ఆంధ్రప్రదేశ్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ బజారులో పెద్ద ఎత్తున నకిలీ ప్రెస్టీజ్ ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. ఆర్కే ఏజెన్సీస్ వద్ద 600 నకిలీ సేఫ్టీ వాల్వులు, ఒక నకిలీ మిక్సీ గ్రైండర్ జార్, శ్రావ్య శ్రీ సర్వీస్ సెంటర్ వద్ద 12 నకిలీ సేఫ్టీ వాల్వులు, రెండు నకిలీ మిక్సీ గ్రైండర్ జార్లు, కృష్ణా ఎంటర్‌ప్రైజెస్ వద్ద ఏడు నకిలీ మిక్సీ గ్రైండర్ జార్లు, ఎస్వీ పద్మావతి ఎంటర్‌ప్రైజెస్ వద్ద 35 నకిలీ డీలక్స్ విసిల్స్, 32 నకిలీ పాపులర్ విసిల్స్, 158 నకిలీ సేఫ్టీ వాల్వులను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై ఎఫ్ఐఆర్ (నెంబర్ 222/2024), బీఎన్ఎస్ సెక్షన్ 318(4).. కాపీహక్కు చట్టం 1957 సెక్షన్ 63, 65 కింద తిరుపతి పోలీస్ స్టేషన్‌లో నమోదు చేశారు. ఎం/ఎస్ ఆర్కే ఏజెన్సీస్ యజమాని రాజేష్, శ్రావ్య సర్వీస్ సెంటర్ యజమాని హరి, కృష్ణ ఎంటర్‌ప్రైజెస్ యజమాని కృష్ణారెడ్డి, ఎస్ వీ పద్మావతి ఎంటర్‌ప్రైజెస్ యజమాని భార్గవి, ఎం/ఎస్ ఎస్కే ట్రేడర్స్ యజమాని కేదార్‌నాథ్ లను అరెస్టు చేశారు.

**వినియోగదారులకు సూచనలు...**

ప్రెస్టీజ్ బ్రాండ్ పేరిట విక్రయిస్తున్న నకిలీ ఉత్పత్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. నకిలీ ఉత్పత్తులతో వినియోగదారులను మోసం చేసే అవకాశముంది. ప్రామాణిక ప్లాట్‌ఫామ్స్ అయిన అధికారిక డీలర్లు, ప్రెస్టీజ్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్స్ నుంచే కొనుగోలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా టీటీకే ప్రెస్టీజ్ ప్రతినిధి మాట్లాడుతూ నకిలీ ఉత్పత్తుల విక్రయంతో వినియోగదారులను మోసం చేయడంతో పాటు కంపెనీ గౌరవానికి భంగం కలిగిస్తున్నారని తెలిపారు. టీటీకే ప్రెస్టీజ్ వినియోగదారులు అధికారిక డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. తప్పనిసరిగా రశీదును తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విధానం వినియోగదారులకు అసలైన ఉత్పత్తులను అందించడంలో సహాయపడుతుందని తెలిపారు. నకిలీ ఉత్పత్తులు విక్రయించే వారిపై కంపెనీ చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.

**- తిరుపతి, బ్యూరో మేజర్‌న్యూస్**

## పూతలపట్టు ప్రభుత్వ వసతి గృహంలో వసతులు కరువు

**పూతలపట్టు, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ అధికారులు పూతలపట్టు మండలం కేంద్రంలో ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీ బాలుర వసతి గృహం విద్యార్థులకు పలు రకాల వసతులు కరువైందని స్థానికులు ఆరోపిస్తున్నారు పూతలపట్టు ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహంలో 64 విద్యార్థులు చదువుతున్నారు వీరికి సరైన వసతులు లేక అవస్థలు పడుతున్నారు బాత్రూంలో సరిగా లేని కారణంగా వెలుపల ఉన్న నీటి కొళాయిల వద్ద విద్యార్థులు అక్కడే స్నానం చేస్తున్నారు అశుభ్రంగా ఉన్న బాత్రూంలో స్నానం చేయడానికి విద్యార్థులు ఇష్టపడడం లేదు అంతేకాకుండా స్థితిల అవస్థలో చేరుకొని సిమెంట్ పిల్లలు రాలుతున్నాయి దీనితో విద్యార్థులు సిమెంట్ పిల్లలు తల మీద పడుతాయని భయంతో గురవుతున్నారు ప్రభుత్వ వసతి గృహంలో ప్రస్తుతం నాలుగు బాత్రూంలో ఉన్నాయి విద్యార్థులు 64 మంది ఉన్నారు. వీరు స్థానలు చేసి పాఠశాలకు ఆలస్యంగా వెళ్తున్నారని తెలిసింది కాబట్టి ప్రభుత్వ అధికారులు పూతలపట్టు వసతిగృహము పరిశీలించి విద్యార్థులు పలు వసతులు కల్పించాలని పేర్లు చెప్పడానికి ఇష్టపడని కొందరు విద్యార్థులు కోరుతున్నారు.





## ఎమ్మెల్సీని సన్మానించిన మండల అధ్యక్షులు బాబు నాయుడు



**గుడిపల్లి, మేజర్ న్యూస్:** తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ను గుడిపల్లి మండల అధ్యక్షులు బాబు నాయుడు పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టిడిపికి అంకితభావంతో పనిచేసే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ని శాసనమండలి విప్ గా నియమించినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం ఏ బాధ్యతలు అప్పగించినా పార్టీ బలోపేతానికి ఒక సైనికుడిలా పని చేస్తానని తెలిపారు. కదా కష్టాన్ని గుర్తించిన నారా లోకేష్ తనకు టిడిపి తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ప్రస్తుతం పార్టీ అధినేత తనను గుర్తించి శాసనమండలి విప్ నియమించడం ఎంతో ఆనందంగా ఉందంటూ, తనకు పదవి బాధ్యతలు అప్పగించిన అధిష్ఠాన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు బెట్టప్ప నాయుడు, హేమంబార్ గౌడ్ , సుబ్బు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఆర్డీఓ కిరణ్మయి



**సూళ్లూరుపేట రూరల్ మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం తుఫానుగా మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున రాబోవు 4 రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే చూచనలు మెండుగా ఉన్నాయని జిల్లా అధికారులు హెచ్చరికలు జారీ చేశారని ' దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూళ్లూరుపేట ఆర్డిఓ కిరణ్మయి తెలిపారు. డివిజన్ పరిధిలో అన్ని మండల రెవెన్యూ కార్యాలయాల్లో 24/7 హెల్ప్ లైన్ సెంటర్లును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు అత్యవసరాలకు టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేయాలని కోరారు. అంతే కాకుండా తీర ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు అధికారులు అందుబాటులో ఉంటూ ప్రజలకు సహకరించాలన్నారు. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు.

## నారా లోకేష్‌ను కలిసిన సి కే బాబు

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ని మంగళవారం మంగళగిరి లోని ఆయన స్వగృహం నందు తెదేపా సీనియర్ నాయకులు మాజీ శాసన సభ్యులు సీకే.బాబు,ఆయన కుమారుడు సీ.కే.సాయిక్రిష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు చిత్తూరు నియోజకవర్గ పరిస్థితులను గూర్చి చర్చించారు.



## శెట్టిపల్లి భూములపై బహిరంగ విచారణ



**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** శెట్టిపల్లి ల్యాండ్ పూలింగ్ నందు అపరిష్కృత (పెండింగ్) భూముల విషయమై రెవెన్యూ డివిజనల్ అధికారి తిరుపతి వారి కార్యాలయం నందు 02.12.2024 (సోమ వారం), 03.12.2024 (మంగళవారం) 04. 12.2024 (బుధవారం) మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు బహిరంగ విచారణ జరపబడుతుందని రెవెన్యూ డివి జన్ అధికారి తెలిపారు. శెట్టిపల్లి రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబరు 428 నుండి సర్వే నంబరు 474 లలోని వ్యవసాయ భూములకు సంబంధించిన అర్జీదారులు, 02.12.2024 వ తేదీన సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం తిరుపతి నందు బహిరంగ విచారణకు మీ వద్ద గల అన్ని పత్రాలతో/ ఆధారాలతో హాజరు కాగలరని కోరారు. శెట్టిపల్లి రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబరు 387 నుండి సర్వే నంబరు 408 లలోని ఇంటి స్థలాలకు/ ఇంటి జాగాలకు సంబంధించిన అర్జీదారులు, 03.12.2024 వ తేదీన మంగళవారం మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు, అదేవిధంగా సర్వే నంబరు 409 నుండి సర్వే నంబరు 427 సర్వే నంబరు 475 లలోని ఇంటి స్థలాలకు/ ఇంటి జాగాలకు సంబంధించిన అర్జీదారులు 04.12.2024 వ తేదీన బుధవారం మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం తిరుపతి నందు బహిరంగ విచారణకు మీ వద్ద గల అన్ని పత్రాలతో/ ఆధారాలతో హాజరు కాగలరని తెలియజేశారు.

## ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్సీ, ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎస్వీ యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద ఉన్న భారతరత్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి అందరికీ మిఠాయిని పంచిపెట్టారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు ఓటు హక్కుతో పాటు రిజర్వేషన్లను ఎమ్మెల్యే ఎంపీలుగా పోటీ చేసే హక్కుని కల్పించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక జిల్లా అధ్యక్షులు లీలా కృష్ణ, జిల్లా కార్యదర్శి చీనేపల్లి కిరణ్ కుమార్, కార్యదర్శి సుమన్, డాక్టర్ శ్రీహరి రావు, సనాతన ధర్మ పరిరక్షణ సమితి తిరుపతి అధ్యక్షురాలు రమాదేవి, ఆర్పిఎఫ్ రెడ్డి శేఖర్, ఎస్ సి యు ఫిలాసఫీ డిపార్ట్మెంట్ జయరామయ్య, శివ కాపు పాల్గొన్నారు.

## రజక కార్పొరేషన్ డైరెక్టర్లకు సన్మానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్లు అరగొండ చంద్ర, మదన్ మోహన్ లకు మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ సన్మానించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మంగళవారం సుగుణమ్మ నివాసంలో వారి ఇరువురుని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రజక కార్పొరేషన్ డైరెక్టర్లుగా తమకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. రజకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ రామ్మూర్తి రాయుల్, లక్ష్మయ్య, నాగరాజు, సుధాకర్, అశోక్, బాబు, యశోద, గీత, ఈశ్వరి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నరసప్ప నాయుడు భార్య మృతదేహాన్ని పరామర్శించిన బొల్లినేని జగన్నాథంనాయుడు

**కే వి బి పురం, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మండలం కుంటిపూడి గ్రామం పోతుల నరసప్ప నాయుడు ధర్మ పత్ని సుబ్బమ్మ మృతికి ఆమె భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు వాళ్ల కుటుంబాన్ని ఓదార్చిన శ్రీకాళహస్తి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కామేశ్వర యాదవ్ తెలుగుదేశం పార్టీ నాయకులు బొల్లినేని జగన్నాథం నాయుడు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:**



కార్వేటి నగరం మండలంలో అన్ని పాఠశాలలో రాజా కుమార్ స్వామి రాజా జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, ఉన్న జడ్పీ హైస్కూల్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కోటేశ్వరరావు, స్వరూప రాణి, గాయత్రీ దేవి అరుణ కుమారి మాట్లాడుతూ విద్యార్థులందరూ రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాలని భారతదేశ అభివృద్ధిలో భాగస్వాములు కావడానికి మీ వంతు కృషి చేయాలని కోరడం జరిగింది. పాఠశాలలో పనిచేస్తున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పి. దేవయ్య విద్యార్థులకు వ్యాసరచన ,వకృత్వ, చిత్రలేఖన, క్విజ్ పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఇద్దరు లాటరీ టికెట్లు విక్రయదారుల అరెస్ట్



పుంగనూరు, మేజర్న్యూస్: పట్టణంలో నిషేధిత లాటరీ టికెట్లు విక్రయిస్తున్న ఇద్దరినీ అరెస్ట్ చేసివారి వద్ద నుంచి 12 లక్షల 80 వేల రూపాయల విలువచేసే లాటరీ టికెట్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లుసీఐ శ్రీనివాసులు మంగళవారం మీడియా సమావేశంలో తెలిపారు. నిషేధిత లాటరీ టికెట్లు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ శ్రీనివాసులు హెచ్చరించారు.

## నాయుడుపేటలో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం -



**నాయుడుపేట టౌన్, మేజర్న్యూస్:** నాయుడుపేటలోని ఎన్ హెచ్ 16 జాతీయ రహదారి మల్లం కూడలి ప్రాంతంలో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. జువ్వలపాలెం ఫ్లై ఓవర్ బ్రిడ్జిస్ సమీపంలో రహదారి అద్వానంగా ఉండడంతో లారీ మరమ్మతులకు గురైంది.దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కిలోమీటర్లు మేర వాహనాలు రోడ్లపై నిలిచిపోయాయి. ఉద్యోగులు, స్కూల్స్, కాలేజీ లకు వెళ్ళేసమయం కావడంతో మరింత ట్రాఫిక్ ఏర్పడింది. విషయం తెలుసుకున్న పోలీసులు పరిస్థితిని చక్కదిద్దారు ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు.

# వర్సిటీలో క్యాంటీన్ టెండర్లను రద్దు చేయాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని క్యాంటీన్ టెండర్లు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం యూనివర్సిటీ రిజిస్టర్ ఆచార్య భూపతి నాయుడుకు వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీలో సుమారు 5000 మంది విద్యార్థులు ఉన్నారని, అన్నపూర్ణ క్యాంటీన్ మూసివేసి సంపూర్ణ క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారన్నారు. సంపూర్ణ క్యాంటీన్ చిన్నదిగా ఉండడం వల్ల విద్యార్థులు కూర్చునేందుకు వీలు లేకుండా ఉందని తెలియజేశారు. క్యాంటీన్లో విక్రయించే వాటికి ధరలు పట్టికలో ఏర్పాటు చేయలేదని వారికి తోచిన ధరకు భోజనం విక్రయిస్తున్నారని ఆరోపించారు. క్యాంటీన్లో పెడుతున్న భోజనం క్వాంటిటీ, క్వాలిటీ విషయంలో విద్యార్థులు అసహనం వ్యక్తం చేశారు. గతంలో 20 రూపాయలకు టిఫిన్ ఇచ్చే వారిని, దాన్ని ఇప్పుడు 30 రూపాయలకు పెంచి విక్రయిస్తున్నారని, ఇదేమిటి అని ప్రశ్నిస్తే విద్యార్థులపై బాధ్యత రహితంగా మాట్లాడుతున్నారని, వెంటనే అధికారులు స్పందించి



కాంటీన్ టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**అకడమిక్ కన్సల్టెంట్ పోస్టులకు వాయిదా వేయాలి..**

శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో నూతనంగా 300 మంది అకాడమిక్ కన్సల్టెంట్ పోస్టులకు భర్తీ వాయిదా వేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీలో నూతనంగా చేపడుతున్న కన్సల్టెంట్ల నోటిఫికేషన్ వచ్చే విద్యా సంవత్సరం వరకు వాయిదా వేయాలని కోరుతున్నామని విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీలో 260 మంది అకడమిక్ కన్సల్టెంట్లు వివిధ డిపార్ట్మెంట్లో విధులు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో అధికారులు కుట్రపూరితంగా దాదాపు 52 మందిని తొలగించారు. అందులో 27 మంది కోర్టుకు వెళ్లి ఈ విద్యా సంవత్సరం నుంచి మళ్ళీ విధుల్లో చేరారు. నూతన కన్సల్టెంట్ పోస్టులు నియామకాలు హర్షనీయమని, అయితే విద్యా సంవత్సరం మధ్యలో ఈ పోస్టులు భర్తీ చేయడం వల్ల వారి జీవితాలు, వారి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయిన్నారు. పోస్టుల భర్తీలో ఎటువంటి వివక్షత చూపకుండా పారదర్శకంగా నిర్వహించి రోస్టర్ విధానం పాటించి, ఇంటర్వ్యూ లలో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా అకడమిక్ కన్సల్టెంట్స్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. దీనిపై రిజిస్టర్ సానుకూలంగా స్పందిస్తూ అకడమిక్ కన్సల్టెంట్ పోస్టులకు భర్తీ పారదర్శకంగా నిర్వహిస్తామని ప్రకటించారు. అలాగే క్యాంటీన్ల విషయంలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఆఫీస్ బేరర్స్ అశోక్, వినోద్, నరేంద్ర, సుస్మిత నాయకులు వీరేష్, మధు, శ్రీరాం పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ నమోదు ఉద్యమంలా కొనసాగాలి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** తెలుగు దేశం పార్టీ ప్రారంభించిన టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఒక ఉద్యమం లాగా కొనసాగాలని గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గురుసాల కిషన్ చంద్ పేర్కొన్నారు. కిషన్ చంద్ టిడిపి శాశ్వత సభ్యత్వ నమోదును లక్ష రూపాయలు చెల్లించి తీసుకొని పలువురికి ఆదర్శంగా నిలవడం పట్ల పలువురు అభినందించారు. ఈ క్రమంలో కిషన్ చంద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ వి ఎం థామస్ ఆదేశాల మేరకు వెదురుకుప్పం మండలం బొమ్మేపల్లి పంచాయతీకి చెందిన తాను టిడిపి శాశ్వత సభ్యత్వ నమోదును పొందడం ఆనందంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించి మండలంలో శాశ్వత సభ్యత్వాలు తో పాటు సాధారణ సభ్యత్వాలను ఒక ఉద్యమం లాగా కొనసాగించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం 100 రూపాయలు చెల్లించి తీసుకుంటే ఐదు లక్షల ప్రమాద బీమా, పిల్లల చదువుకి ఆర్థిక సాయం, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు వంటి ప్రయోజనాలను తెలుగుదేశం పార్టీ కల్పిస్తుందన్నారు. రాష్ట్రంలో నవంబరు 25 నాటికి 50 లక్షల సభ్యత్వాలు నమోదు మైలురాయికి చేరుకోవడం హర్షింపదగ్గ విషయం అన్నారు. నియోజకవర్గంలో శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ టిడిపి సభ్యత్వ నమోదు చేపించడంలో ముందంజలో ఉండడం శుభపరిణామం అన్నారు. వెదురుకుప్పం మండలంలో టిడిపి సభ్యత్వ నమోదుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావడం సంతోషదాయకమన్నారు.

## పూతలపటురాజ్యాంగ దినోత్సవం



**పూతలపట్టు, మేజర్న్యూస్:** 75 వ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా పూతలపట్టు మండలంలో పూతలపట్టు రంగంపేట క్రాస్ పి కొత్తకోట తిప్పనపల్లి వే నూతనపల్లి కొత్తూరు గ్రామాల నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి విగ్రహాలకు చిత్రపటాలకు గజ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ మునిరత్నం రాష్ట్రపతి అవార్డు గ్రహీత జీవరత్నం. సర్పంచులు ఎంఎస్ మనీ మాస్లమని దళిత నాయకులు జైపాల్ రామ్మూర్తి. నాగరాజు.సాయి ఫోటో స్టూడియోదాము.వెంకటరమణ.రాధాకృష్ణ. సుబ్రహ్మణ్యం (జి ఎస్,)సుబ్రహ్మణ్యం .బాలాజీ రాజేంద్రన్. షణ్ముగం. వినాయక.రవీంద్రబాబు.రవి. సుందర్ రాజ్. ఉమాపతి. తదితరులు పాల్గొన్నారు వచ్చిన వారికి స్వీట్లు పంచిపెట్టారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

**- జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**



భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద ఉన్న రాజ్యంగ రూపకల్పనలో ముఖ్య భూమిక పోషించిన డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులిశ్రీకాంత్ జై భీమ్ ఆర్మీ సభ్యులు వారి సేవలను స్మరించుకోవడం జరిగింది. జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యమైన మనదేశంలో భిన్నత్వంలో ఏకత్వం, ప్రజల హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడడంలో భారత రాజ్యాంగానిది కీలక పాత్ర అత్యున్నత విలువలతో కూడుకున్న రాజ్యాంగం దేశ ప్రజలందరూ సమానమేనని ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, ఆదేశిక సూత్రాలతో కుల, మత, భాష, లింగ, ప్రాంత, జాతి మొదలైన తారతమ్యాలు లేకుండా జీవించే అవకాశం రాజ్యాంగం కల్పించిందని, అయితే నేడు రాజ్యాంగం అందించిన ఫలాలు పూర్తిస్థాయిలో పేదవారికి అందడం లేదని, రాజకీయ నాయకులు వారి స్వలాభం కోసమే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేదలకు అందించిన రాజ్యాంగాన్ని వినియోగించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో అల్లం మని. నాగరాజు. బావులూరు నాగరాజు బిఎస్ఎన్ఎల్. కారని భాస్కర్ రావు. బిఎస్ఎన్ఎల్. మురళి. మస్తాన్. సిద్దయ్య. తదితరులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి



**తడ, మేజర్ న్యూస్:**

తడ రైల్వే గేట్ దగ్గర మంగళవారం ఓ వ్యక్తి రైల్వే ట్రాక్ దాటుతుండగా ట్రైన్ తగిలి క్రిందపడి అక్కడే మృతి చెందాడు. అతని వద్ద ఎటువంటి ఆధారాలు లేవు రైల్వే పోలీసులు మృతి చెందిన వ్యక్తిని సూళ్లూరుపేట ప్రభుత్వ హాస్పిటల్ లకు తరలించారు. ఈ ఫోటోలో ఉన్న వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టినట్లయితే వెంటనే సూళ్లూరుపేట రైల్వేపోలీస్ వారిని సంప్రదించాలని రైల్వే పోలీసులు తెలిపారు.

## చంద్రమాకులపల్లి సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీఓ

**పుంగనూరు, మేజర్న్యూస్:** చంద్రమాకులపల్లి పంచాయతీ సచివాలయాన్ని మంగళవారం ఉదయం ఎంపీడీవో లలితా మాధురి తనిఖీలు నిర్వహించారు ఆమె మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రభుత్వం వారు ఆదేశించిన సమయానికి వచ్చి విధులను నిర్వహించాలన్నారు ఎవరైనా విధి నిర్వహణలో గ్రామంలోని ప్రజలకుఎటువంటి ఇబ్బందులకు గురిచేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పని హెచ్చరించారు.

## గూడూరులోని డిఆర్‌డబ్ల్యు డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్, సీడ్‌ఆఫ్, డిఆర్‌డిఏ సంయుక్త ఆధ్వర్యంలో గూడూరులోని డిఆర్‌డబ్ల్యు డిగ్రీ కళాశాల నందు 29-11- 2024 అనగా ఈ శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి జాబ్ మేళా నిర్వహించబడును. జాబ్ మేళా నిర్వహించే ప్రదేశం: ఈ జాబ్ మేళాలో బహుళ జాతీయ కంపెనీలైన అల్ట్రా మెరైన్ పిగ్మెంట్స్, ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్, డైకిన్ ఎయిర్ కండిషనర్ కంపెనీ మొదలగు కంపెనీలలో ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడును. విద్యార్హతలు: పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ లేదా ఐటిఐ లేదా డిప్లమా లేదా ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణ అయిన యువతీ యువకులు అర్హులు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు ఆధార్ కార్డు జిరాక్స్, విద్యార్హత సంబందించిన సర్టిఫికెట్స్ జిరాక్స్ మరియు బయోడేటా ఫామ్‌తో పాటు కింద ఇచ్చిన రిజిస్ట్రేషన్ లింక్ లో తప్పనిసరిగా నమోదు చేసుకొని కచ్చితంగా లిఅడ్మిట్ కార్డుతో జాబ్ మేళాకు హాజరవ్వవలెను అని ఆర్ లోకనాథం, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి, తిరుపతి జిల్లా ఒక ప్రకటనలో తెలియజేశారు. మరిన్ని వివరాలకు 8639835953 మొబైల్ నెంబర్లను సంప్రదించగలరు.

## 3న నాయుడుపేటలో అయ్యప్పస్వామి అఖండ జ్యోతి పూజోత్సవం

**- అయ్యప్పస్వామి సేవా సమితి అధ్యక్షులు కామిరెడ్డి రాజారెడ్డి**

**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** నాయుడుపేటలో ప్రతి ఏట ఎంతో వైభవంగా నిర్వహించి



భగవాన్ శ్రీ అయ్యప్పస్వామి 43వ జ్యోతి పూజోత్సవాన్ని డిసెంబర్ 3వ తేదీన అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు అయ్యప్పస్వామి సేవా సమితి అధ్యక్షులు కామిరెడ్డి రాజారెడ్డి తెలియజేశారు. పూజోత్స వాలకు సంబంధించిన బుక్‌లెట్‌లను మంగళవారం అయ్యప్పస్వామి సేవా సమితి ఉపాధ్యక్షులు కనమర్లపూడి సుబ్రమణి నివాసం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ శబరిమలైలో స్వామివారి సన్నిధిలో నిర్వహించే కర్పూరజ్యోతిని తలపించేలా ప్రతిఏట అయ్యప్పస్వామి జ్యోతి పూజో త్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలోనే పట్టణంలోని గాంధీ పార్కు సమీ పంలో అఖండ జ్యోతి పూజోత్సవాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి జలదంకి వెంకటకృష్ణారెడ్డి, పాపారెడ్డి చంద్రారెడ్డి, కార్య దర్శి కె సంజయ్‌కుమార్, సభ్యులు చిరువెళ్ల మునిరాజా, చదలవాడ కుమార్, గంధవల్లి సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :**



శ్రీకాళహస్తి భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు జిల్లా బాలుర ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం స్కౌట్ మాస్టర్ ఎస్ కె. అజారుద్దీన్, గైడ్ కెప్టెన్ పద్మావతి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్‌ని అందరూ ప్రతి రోజూ స్మరించుకోవాలని. చిన్నతనంలో మన రాజ్యాంగాన్ని చదువుకోవాలని కోరారు. అనంతరం స్కౌట్స్ అండ్ గైడ్స్ చేత ప్రతిజ్ఞ చేయించారు.

## చిట్టమూరులో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**చిట్టమూరు మేజర్ న్యూస్:** 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని చిట్టమూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మనోహర్ గౌడ్ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఊరురా పాఠశాలల విద్యార్థులు అంబేద్కర్ చిత్రపటాన్ని, రాజ్యాంగపీఠికలను చేతభూని,రాజ్యాంగ పరిరక్షణ, విలువలను గూర్చి నినదిస్తూ ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చెప్పుకోలేక... తప్పుకోలేక విలవిల్లాడుతున్న సైబర్ బుల్లియింగ్ బాధితులు

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** మంగళవారం రోజున, కార్వేటి నగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విభాగము సోషల్ మీడియా, సైబర్ బెదిరింపులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి




ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏ ఎస్ ఐ మునికృష్ణ మాట్లాడుతూ రోజురోజుకు దేశంలో సైబర్ బుల్లియింగ్ బాధితులు ఎక్కువవుతున్నారని, తద్వారా యువత ఆత్మ న్యూనత, కుంగుబాటుకు లోనవుతున్నారని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో మారు పేర్లతో సైబర్ బుల్లియింగ్ నేరాలకు పాల్పడుతున్న వారిని గుర్తించడం సాధ్యమని తెలియజేశారు. విద్యార్థులందరూ జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి పునాది రాజ్యాంగం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** నేటి సమాజంలోని ప్రతివ్యక్తి రాజ్యాంగ హక్కులను పొందుతూ ప్రజాస్వామ్యానికి పునాదిగా రాజ్యాం గం నిలిచిందని శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణీ సదాశివమూర్తి తెలిపారు. మంగళవారం విశ్వవిద్యాల యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి వేద విభాగ విద్యార్థులతో, ఆగమ విభాగవిద్యార్థులు అధ్యాపకులతో, వేద భాష్య వి భాగ విద్యార్థులు, అధ్యాపకులతో, వేదాంగ విభాగ విద్యార్థులు, అధ్యా పకులతో, పౌరోహిత్య విభాగ విద్యార్థులు అధ్యాపకులతో రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగ హక్కులను విద్యార్థు లకు తెలియజేశారు. అనంతరం కులపతులు ఆచార్య రాణీ సదాశివ మూర్తి అధ్యక్షతన జరిగిన సభలో విశ్వవిద్యాలయంలో గల టీచింగ్, నాన్ టీచింగ్ ప్రచురణ విభాగ ఉద్యోగులు అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య రాధా గోవింద త్రిపాఠి, అకడమిక్ డీన్ ఆచార్య సుబ్రహ్మణ్య శర్మ, ఫైనాన్స్ ఆఫీసర్ అంజిరెడ్డి, డీన్లు, విభాగాధ్యక్షులు పీ.ఆర్వో డాక్టర్ టి.బ్రహ్మాచార్యులు పాల్గొన్నారు.



# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగాన్ని ఆమోదించి నవంబర్ 26 మంగళవారంకి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి హరిజనవాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతుగుంట




చిట్టిబాబు ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ, రాజ్యాంగ విలువలు ,దేశము పట్ల గౌరవ భావం విద్యార్థి దశ నుంచే అలవరసుకోవాలని ప్రధానోపాధ్యాయులు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అడవిబూదుగూరు హరిజన వాడ ప్రధానోపాధ్యాయులు పోతుగుంట చిట్టిబాబు తెలిపారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ జాతీయ నాయకుల, చరిత్ర కారుల, ఉన్నతమైన వ్యక్తుల జీవిత చరిత్రను అవగాహన చేసుకొని ఉన్నత స్థాయికి విద్యార్థులు ఎదగాలని కోరుతూ విద్యార్థులచే రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. తదనంతరం విద్యార్థులతో కలిసి జాతీయ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేంద్ర పాల్గొన్నారు.

## దేశంలో ప్రాథమిక చట్టం రాజ్యాంగం : సి.ప్రకాష్ బాబు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** భారతదేశంలో అత్యున్నతమైన ప్రాథమిక చట్టం భారత రాజ్యాంగం అని శ్రీవేంకటేశ్వర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సి ప్రకాష్ బాబు అన్నారు. మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం అని కళా శాలలో విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ నేటి రాజకీయ పరిపాలనా కార్యకలాపాలను క్రమం బద్ధం చేసే నియమావళని, రాజ్యాంగ 'ప్రస్తావన' ప్రజల జీవన గతికి కరదీపికని, దేశానికి ఆత్మయే రాజ్యాంగమని అభివర్ణించారు. జాతి నిర్మాణంలో రాజ్యాంగం దిక్సూచిగా నిలిచిందని తెలిపారు. ప్రతి పౌరుడు రాజ్యాంగం పట్ల విధేయత కలిగి రాజ్యాంగ మౌలిక లక్షణా లను అవగాహన కలిగి ఉండాలన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో డా.బి.ఆర్.అంబేద్కర్ కృషిని ప్రశంసిస్తూ రాజ్యాంగ నిర్మాతలకు నివాళులర్పించారు. పౌరశాస్త్ర అధ్యాపాకులు డా.సి.ఎల్.చెన్నా రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు, వివక్షలేని అవకాశాలు ప్రజలకు లభించి అనుభవించినపుడు సామాజిక న్యాయం ప్రజలకు కలుగుతుందన్నారు. రాజ్యాంగ విలువలపై అవగాహన కల్పించేందుకు, వారిని చైతన్య పరిచేందుకు విద్యార్థులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ విద్యార్థుల చేత భారత రాజ్యాంగ 'పీఠిక' ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్. ఎస్.ఎస్, ఎన్.సి.సి.క్యాడెట్స్ పాల్గొన్నారు.

## తొణుకుమాలలో రాజ్యాంగ దినోత్సవం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని తొణుకు మాల గ్రామ పంచాయతీ లో అమృత్ సర్ ఓవర్ కార్యక్ర మాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మండల బీసీ సెల్ అధ్యక్షులు మేకల



కుమార్, గ్రామ సర్పంచ్ బొమ్మిళ్ల త్రివిక్రమ్, గ్రామ ఉపసర్పంచ్ అరిపినేటి విజయభాస్కర్, గ్రామ పార్టీ అధ్యక్షులు రాగి చంద్రయ్య, మదనం బేటి భీమాచారి, గ్రామ కార్యదర్శి కావాలి వెంకటరమయ్యా, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు వినయ్ మొగిలి గుంట, ఎ పిఓ గిరిబాబు, జెఇ చలపతి, టిఎ భార్గవి, ఎఫ్ఎ వాసు, మౌళి, పురేంద్ర, సుబ్బరాయుడు, గిరి, తదితరులు పాల్గొన్నారు.

## చట్టం అందరికీ సమానం జాతీయ చట్ట దినోత్సవం

**- శ్రీకాళహస్తి అదనపు జడ్జి శ్రీనివాస్ నాయక్**



శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: జాతీయ చట్ట దినోత్సవం. వరకట్న వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి కోర్టు ఆవరణలో 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్. సీనియర్ సివిల్ జడ్జ్ బేబీ రాణి ఆధ్వర్యంలో న్యాయవాదులతో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటిగా రాజ్యాంగ ప్రవేశిక ప్రమాణ దినపత్రమును ప్లెడ్జ్ రూపంలో ప్రమాణం చేశారు. అనంతరం జాతీయ చట్ట దినోత్సవం. వరకట్న వ్యతిరేక దినోత్సవంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు. కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 26 ఇండియా రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటుంది. దీన్నే సంవిధాన్ దివాస్ అని కూడా అంటారు. ఇదే రోజు జాతీయ చట్ట దినోత్సవం నేషనల్ లాడే జరుపుకుంటారు. 1949 నవంబర్ 26న భారతదేశం రాజ్యాంగాన్ని దత్తత చేసుకుంది. అంటే భారత రాజ్యాంగ అసెంబ్లీ రాజ్యాంగాన్ని స్వీకరించింది. ఆ తర్వాత 1950 జనవరి 26 నుంచి భారతంలో రాజ్యాంగ అమల్లోకి వచ్చింది అని అన్నారు. వరకట్నాన్ని నిషేధించి చాలా సంవత్సరాలు అయింది. వరకట్న చట్టాలు చాలా కఠినంగా ఉందని ఇది ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని తెలిపారు.

## ప్రజాస్వామ్యానికి హక్కులే పునాదులు

**కుప్పం, మేజర్‌న్యూస్:**



75వ రాజ్యాంగ దినోత్స వం సందర్భంగా కుప్పం నియోజకవర్గ జన సేన పార్టీ సమన్వ యకర్త నరేష్ ఆధ్వ ర్యంలో జనసేన పార్టీ ఆఫీస్‌లో పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కుప్పం పట్టణంలోని నేతాజీ రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ 75 ఏళ్లుగా ప్రతి పౌరుడి,హక్కులను కాపాడుతూ బాధ్యతలను గుర్తు చేస్తూ న్యాయాన్ని నిలబెడుతూ ధర్మాన్ని పరిరక్షిస్తూ రెపరెపలాడుతున్న మనందరి ఆత్మగౌరవ పతాక భారత రాజ్యాంగం. కనుక దేశ ప్రజలకు..భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు. తెలియచేశారు.

# చట్టం చుట్టమేనమ్మా..! పక్షుల రక్షణ ఎలాగమ్మా..!?

**వన్యప్రాణి రక్షిత ప్రాంతంలో నిబంధనలకు తూట్లు.?**

**పక్షుల రక్షిత ప్రాంతం చిన్నాభిన్నం...**
**మామూళ్ల మత్తులో అధికారగణం.?**

**ప్రభుత్వ, పక్షుల రక్షిత ప్రాంతాలలో విచ్చలవిడి తవ్వకాలు, ఆక్రమణలు..?**



**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** కొంతమంది ప్రభుత్వాధికారులు ప్రతి పనిని పైసాతో ముడి పెడుతూ అందిన కాడికి దండుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. చిట్టమూరు మండలం బురదగాలి కుమ్మరపాళెం పరిదిలో పక్షుల రక్షిత ప్రాంతంలో వైఎస్ఆర్సీపి నాయకుడి బంధువొకరు నిబంధనలకు తూట్లు పొడుస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. చాప కింద నీరుల అవినీతి ప్రవాహం కొనసాగుతున్నా ఉన్నతాధికారులు స్పందించక పోవడం, నిర్లక్ష్యం రాజ్యమేలుతుండడంతో అవినీతి, ఆక్రమణ దారులు ఆడిందే ఆట,పాడిందే పాటగా కొనసాగుతోంది. ఏళ్ల తరబడి ఎర్రమట్టి రోడ్డులోనే ప్రయాణం కొనసాగిస్తూ, నిత్యం ప్రయాణ కష్టాలను అనుభవిస్తూ, ప్రాణాలు పోతున్నా రక్షిత ప్రాంతం పేరుతో అక్కరకు రాని చట్టాలు, చుట్టాలు చేతిలో అధికారం అవినీతి పందారం చందాగా అక్రమార్కులకు అండగా ఉంటూ రక్షిత ప్రాంతాన్ని చిన్న భిన్నం చేస్తున్నా అడిగే దిక్కే లేకుండా పోయారు.ప్రతిపక్ష నేత బంధువైనా అధికారపార్టీ నేతల అండతో చట్టం చుట్టమైందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

చిట్టమూరు మండలం బురదగాలి కుమ్మర పాలెం పరిధిలోని హైసెక్యూరిటీ జోన్‌లో ఉన్న వైల్డ్ లైఫ్,ప్రభుత్వ భూముల ఆక్రమణ,విచ్చలవిడి తవ్వకాలు, చెరువు, రోడ్ల నిర్మాణం, విద్యుత్ లైన్ల ఏర్పాటు చేసి,పక్షుల రక్షిత ప్రాంతంలో వ్యతిరేక కార్యక్రమాల నిర్వహిస్తుండడంపై పలువురు విమర్శలు చేశారు. పలువురు అందించిన సమాచారం మేరకు చిట్టమూరు మండలం బురదగాలి కుమ్మరపాలెం పరిధిలో పక్షుల రక్షిత ప్రాంతంలో ఉన్న భూములను సైతం అక్రమార్కులు వదలడం లేదు. సర్వే నంబర్1 హై సెక్యూరిటీ పక్షుల రక్షిత ప్రాంతం, సర్వే నంబర్2లో పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు ఉన్నాయి. ఈ ప్రాంతంలో కారు చౌకగా 100 ఎకరాలకు పైగా కొనుగోలు చేసిన భూస్వామి పక్షుల రక్షిత ప్రాంతం, ప్రభుత్వ రెవెన్యూ భూములను ఆక్రమించుకుని చెరువు నిర్మాణం చేపట్టడం, దాదాపు రెండు కిలోమీటర్ల మేర విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసి, రోడ్డు నిర్మాణాలను సైతం ఎలాంటి అనుమతులు లేకుండానే నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేశారు. తీర ప్రాంత గ్రామాలైన ఎల్లూరు, బురదగాలి కుమ్మరిపాలెం పంచాయితీల పరిధిలోని గ్రామాలకు నిత్యంరాకపోకలు సాగించే ప్రధాన రహదారులు అస్తవ్యస్తంగా తయారై, రవాణా సౌకర్యాలు అందక నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటూ, అగచాట్లు పడుతున్నా రోడ్డు నిర్మాణాలు, మరమ్మత్తులకు అడ్డొచ్చే నిబంధనలు ఆక్రమణదారులకు వర్తించకపోవడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అరికట్టాల్సిన అధికారులు కన్నెత్తి చూడకపోవడంపై కూడా ఆరోపణలు చేశారు. అధికారపార్టీ నేతల అండతోనే అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులకు ముడుపులు ముడుతుండటంతో అక్రమార్కుల జోలికి వెళ్లడం లేదంటున్నారు.డబ్బు ఇవ్వలేని నిరుపేదలు చిన్న తప్పులు చేస్తే ఆగ మేఘాల మీద వాలిపోయి, కొరడా జలుపించే అధికారులు డబ్బులిస్తే ప్రభుత్వ భూములను ప్రైవేటుపరం చేస్తున్నారన్నారు. రాజకీయ నేతల ఒత్తిళ్లు,ఆక్రమ దారులు ఇచ్చే మామూళ్ళకు తలొగ్గి సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో పక్షుల రక్షిత ప్రాంతం కబ్జాకు గురవుతోందంటున్నారు. విదేశీ వలస పక్షులకు ఆవాస కేంద్రాలుగా పేరొందిన ఈ ప్రాంతం మరింత ప్రాధాన్యం పెంపొందేలా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని పలువురు పక్షుల ప్రేమికులు కోరుతున్నారు. పక్షుల రక్షిత ప్రాంతంలో ఆక్రమణలు, అక్రమాలపై త్వరలో మరో సమగ్ర కథనం.





## ప్రజాస్పందనకు రెవెన్యూ అధికారుల స్పందన

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల మేరకు పిజిఆర్ఎస్ చలానా ప్రకారం తిరుపతి రూరల్ మండలం రెవిన్యూ అధికారులు స్పందించి మంగళవారం క్షేత్ర స్థాయిలో సర్వే చేయడం జరిగింది. వివరాల్లోకెళ్తే తిరుపతి రూరల్ మండలం, ధనలక్ష్మి నగర్, అవిలాల రెవిన్యూ దాఖలో సర్వేనెంబర్ 142A/25లో వి.మాధవి 2013 సంవత్సరంలో 19 అంకణాలు స్థలం నాన్ అప్రూల్ కొనడం జరిగింది. అయితే కొంతమంది ఆ స్థలంలో పబ్లిక్ రోడ్డు అనుకొని మట్టి వేయడంతో వెంటనే ఆ స్థలంకు చెందిన మాధవి అధికారులకు ఫిర్యాదు చేయడంతో రూరల్ మండలం, రెవెన్యూ అధికారులు సర్వే అర్జీదారుడు సమక్షంలో 142A/25లో నాన్ అప్రూవల్ ప్లాట్ లోని 20వ పార్ట్ చేసి ఈ స్థలం రోడ్డు స్థలం కాదని మాధవి పేరుతో ఉన్న స్థలంగా సర్వే చేసి రికార్డు ఇచ్చారు.



## భారత రాజ్యాంగం ఆమోదించబడి నేటికి 75 సంవత్సరాలు : ఎస్పీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** 1949న మన భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు, ఈ మహోత్తర దిన జ్ఞాపకార్థం మన దేశం యొక్క పురోగతికి మూలస్తంభంగా ఉన్న న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం యొక్క సూత్రాలను పొందుపరచడం జరిగింది. భారత రాజ్యాంగం ఆమోదించబడి నేటికి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తిరుపతి జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి తిరుపతి ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ చట్టాన్ని అమలు చేసే అధికారులుగా, ఈ విలువలను సమర్థించడం, ప్రతి పౌరుడు సురక్షితంగా, గౌరవంగా, సాధికారతతో ఉన్నట్లుగా భావించడం అందరి కర్తవ్యం. వివక్ష లేదా అన్యాయానికి భయపడకుండా ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందే వాతావరణాన్ని సృష్టించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహత్తర సందర్భాన్ని మనం జరుపుకుంటున్నప్పుడు, అందరి హక్కులు, గౌరవాన్ని పరిరక్షించడంలో మన నిబద్ధతను పునరుద్ఘాటిద్దాం. శాంతి భద్రతల పరిరక్షణకు, నేరాలను నిరోధించడానికి, శాంతి, సామరస్య సంస్కృతిని పెంపొందించడానికి మేము అవిశ్రాంతంగా కృషి చేస్తూనే ఉంటాము అని అన్నారు. మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ మన కంటూ ప్రత్యేకమైన రాజ్యాంగం ఏమీ లేకపోవడంతో, అలా కాదని మనకంటూ ఒక ప్రత్యేకమైన రాజ్యాంగం కావాలని అంబేద్కర్ లాంటి మహానుభావులు కృషి చేసి రాజ్యాంగాన్ని తీసుకురాగా, అది ఆమోదించబడి, నేటికి 75 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఈ దినోత్సవ వేడుకలను జరుపుకోవడం చాలా గర్వకారణమన్నారు. ఒక్కో మతానికి ఒక్కో పవిత్ర గ్రంథం ఉన్న మన సమాజంలో అన్ని మతాలను ఒక్క తాటిపై తీసుకు వచ్చి దేశం మొత్తం గర్వించి అనుసరించే పవిత్ర గ్రంథం "రాజ్యాంగం" ప్రపంచ దేశాల మొత్తం తల ఎత్తుకుని చూసే విధంగా అతిపెద్ద ప్రజాస్వామ్యంగా ఏర్పడి ముందడుగు వేసి మన భారతదేశం ఇలా నడుచుకోవడానికి ప్రధాన కారణమైన రాజ్యాంగాన్ని భారత పార్లమెంట్ ఆమోదించబడి నేటికి 75 ఏళ్ళు పూర్తి చేసుకున్నదని ఈ మహా దినాన్ని నేను కూడా గర్విస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు రవిమనోహరాచారి శ్రీనివాసరావు ఏఆర్, గిరిధర్ ఎస్‌బి డీఎస్పీ రవీంద్ర రెడ్డి ఏ.ఆర్ డీఎస్పీ, ఆర్ఐలు రమణ రెడ్డి, పోతుల రాజు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# నగరంలోని రోడ్లలో గుంతలను పూడ్చండి

**కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి నగరంలోని ప్రధాన వీధులు, సందుల్లోని రోడ్లలో ఎక్కడా కూడా గుంతలు లేకుండా పూడ్చాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం ఉదయం నగరంలోని అన్నమయ్య కూడలి, రైతు బజారు, ఎమ్మార్‌పల్లి, పోలీసు స్టేషన్ రోడ్డు, ఆర్.సి.రోడ్డు, తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను, రోడ్లపై ఉన్న గుంతలను ఇంజినీరింగ్, హెల్త్ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. పలు చోట్ల గుంతలు ఉండడం, మురుగు నీరు రోడ్లపైకి వస్తుండడంతో అధికారులపై అసహనం వ్యక్తం చేసి, వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రధాన వీధులు, సందుల్లో గల రోడ్లలో గుంతలను పూడ్చలాని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పలుచోట్ల ఉన్న చెత్త కుప్పలను తొలగించాలని హెల్త్ సిబ్బందిని ఆదేశించారు.మురుగు నీరు రోడ్లపైకి వస్తున్నాయని వెంటనే వాటిని అరికట్టి, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అనంతరం ఈఎస్ఐ వద్ద గల అన్నా క్యాంటీన్‌ను కమిషనర్ పరిశీలించారు. ప్రజలకు అందిస్తున్న టిఫిన్‌ను పరిశీలించారు. పరిశుభ్రమైన వాతావరణంలో ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలన్నారు. రాయలచెరువురోడ్డులోని రైతు బజార్‌ను పరిశీలించి వాహన చోదకులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, డి.ఈ మహేష్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య ఉన్నారు.




## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు, 4.ఎర్రవారి పాలెం

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

# "సమాజంలో సమానత్వ సాధనకు రాజ్యాంగం కృషి"

**- సదుమూరు హైస్కూల్‌లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు**



**కుప్పం, మేజర్‌న్యూస్:** సమాజంలో సమానత్వాన్ని సాధించేందుకు రాజ్యాంగం కృషి చేస్తుందని కుప్పం మండలంలోని టి.సదుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ,పద్మనాభ రాజ తెలిపారు. టి. సదుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతి భారతీయుడికి తమ హక్కులు, బాధ్యతలు, సమానత్వం గురించి తెలియజేసే అవకాశం కూడా ఇస్తుందని వివరించారు. ప్రతి సంవత్సరం నవంబర్ 26 న రాజ్యాంగ దినోత్సవాన్ని "సంవిధాన్ దివస్" గా దేశవ్యాప్తంగా జరుపుకుంటారని చెప్పారు. ప్రజల హక్కులను, కట్టుబాట్లను, మరియు ప్రభుత్వ విధానాలను ఏర్పరచడానికి రాజ్యాంగం అత్యంత కీలకమైన ఆధారమని పేర్కొన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు సామూహికంగా ప్రతిజ్ఞ చేసారు. విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ. చిత్రలేఖన, డ్రామా పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేసారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మనాభ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి : హెచ్.ఎం కేశవులు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని డీ.ఎం. పురం ఉన్నతపాఠశాల హెచ్.ఎం కేశవులు పేర్కొన్నారు. పాఠశాల నుండి రాష్ట్ర స్థాయి పోటీల్లో సాఫ్ట్ బాల్ టీంకి ప్రాతినిధ్యం వహించిన వినాయక,సాయి కిరణ్, పావని సాయి లను హెచ్.ఎం,వ్యాయమ ఉపాధ్యాయులు తిరుమల రాజు, ఉపాధ్యాయులు అభినందించారు.రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో జిల్లా ని 3వ స్థానంలో నిలిపిన విద్యార్థులను జనసేన నాయకులు యుగంధర్ పొన్న మెడల్స్ తో సత్కరించి వ్యాయామ సంచాలకులు తిరుమల రాజు, హెచ్.ఎం.కేశవులు నీ అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరిత, సరస్వతి, మాలతి, సుమతీ, సుబ్రమణ్యం రెడ్డి, వెంకటరమణయ్య, డిల్లి బాబు, రంజిత్ కుమార్, రాములు, తిరుమల రాజు, హారి ప్రకాష్ పాల్గొన్నారు.



# మహిళల చట్టాలపై అవగాహన కార్యక్రమం.

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మహిళలందరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఏపిఎం కవిత అన్నారు. కార్వేటి నగరం మండలంలో జెండర్ ఆధారిత హింస కు వ్యతిరేకంగా కార్వేటి నగరం మండల సమైక్య నందు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అదేవిధంగా సభ్యులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఆడవారి మీద జరిగే హింస వ్యతిరేకంగా బాల్య వివాహాలు, గృహహింస ,ఈవ్ టీసింగ్, చట్టాల మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఈసీ సీసీలు డిఎంజి అకౌంటెంట్ పాల్గొన్నారు.



# నాగిరెడ్డిపల్లిలో రాజ్యాంగం దినోత్సవం



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని నాగిరెడ్డిపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.అనంతరం విద్యార్థులతో మాక్ పార్లమెంటును నిర్వహించి,విద్యార్థులకు పార్లమెంట్, రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబు మాట్లాడు తూ..1949నవంబర్ 26న భారత రాజ్యాంగసభ రాజ్యాంగాన్ని ఆమోదించినప్పటికీ,1950 జనవరి 26నుండి రాజ్యాంగం అమలులోకి వచ్చిందనన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచంలో కెల్లా అతిపెద్ద లిఖిత రాజ్యాంగమని కేంద్ర ప్రభుత్వం 2015 నవంబర్ 19న ఒక గెజెట్ నోటిఫికేషన్ ద్వారా నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించిందన్నారు. భారతీయులందరూ రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ఆశయాలను గౌరవించాలని విద్యా ర్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ గొప్పతనం గురించి అధికారులు ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేంద్రనాథ్, పరిపాలన అధికారి కె.మధుసూదన్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలి

**- రాజ్యాంగ స్ఫూర్తిగా ప్రతి విద్యార్థి నడుచుకోవాలి**
**- మండల విద్యాశాఖ అధికారిణి శైలజా**

**ఓజిలి, మేజర్‌న్యూస్:** విద్యార్థినీ, విద్యార్థులు భారత రాజ్యాంగ నిర్మాత డా .బాబాసాహెబ్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా పనిచేయాలని ఎంతో ఉన్నతమైన రాజ్యాంగం రచించిన పెద్దల ను గుర్తుచేసుకోవడం ప్రాథమిక బాధ్యతగా గుర్తించుకొని రాజ్యాంగానికి లోబడి నడుచుకోవడం వల్లనే తోటి పౌరులకు గొప్ప గౌరవం ఇచ్చిన వారమవుతామని ప్రపంచంలో కెల్లా అత్యున్నత రాజ్యాంగం మన భారత రాజ్యాంగం అని, రాజ్యాంగ స్ఫూర్తిగా ప్రతి ఒకరూ నడుచుకోవాలని, సదరు మార్గదర్శకాల మేరకు అందరూ బాధ్యతగా రాజ్యాంగ స్ఫూర్తిగా బడులలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులకు తమ సేవలు అందించాలని విద్యార్థిని ,విద్యార్థులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చూపిన బాటలో నడవాలని మండల విద్యాశాఖ అధికారిణి శైలజా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలోభారత రాజ్యాంగ ప్రవేశిక ఆమోద దినం సందర్భంగా భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో భారత రాజ్యాంగ ప్రవేశిక ఆమోద దినాన్ని ఘనంగా ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల విద్యాశాఖ అధికారిణి శైలజా మండల విద్యాశాఖ అధికారి(2)చంద్రశేఖర్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం రాజ్యాంగ ప్రవేశిక చదివి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిణి, మండల విద్యాశాఖ అధికారి(2) మాట్లాడుతూ మన భారత రాజ్యాంగం ఎంతో గొప్ప ఆదర్శవంతమైన రాజ్యాంగమని పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించిన మహానుభావులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరకాలం మన ప్రజలందరి మదిలో ఉన్నారని అన్నారు. పలుమార్లు మేథోమథనం అనంతరం రాజ్యాంగం రూపొందిందని అన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 26 న "సంవిధాన్ దివస్" దేశవ్యాప్తంగా జరుపుకుంటారని, ఈ రోజున 1949లో భారత రాజ్యాంగం అంగీకరించబడిన రోజును గుర్తు చేస్తుందని, ఆ రోజు రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు మొదలు పెట్టారని, కానీ ఇది 1950 జనవరి 26 న పూర్తిగా అమలులోకి వచ్చిందని పేర్కొన్నారు. నాటి నుండి భారతదేశం ఒక ప్రజాస్వామ్య దేశంగా అధికారికంగా మారిందని అన్నారు. కాలానుగుణంగా మన రాజ్యాంగంలో సవరణలు ఎప్పటికప్పుడు జరుగుతున్నాయని తెలిపారు. రాజ్యాంగ ప్రవేశికలోని ప్రతి పదం ఎంతో మహోన్నతమైన భావజాలాన్ని కలిగి ఉన్నదని, సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్యం, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వానికి హామీ ఇస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా మనం ప్రజాసేవలో రాజ్యాంగ స్ఫూర్తిగా పనితీరు ఉండాలని విద్యార్థినీ ,విద్యార్థులకు అభ్యున్నతికి వారి సంక్షేమానికి అభివృద్ధికి మనసా వాచా కర్మణా బాధ్యతగా అంకితభావంతో పనిచేయాలని పేర్కొన్నారు రాజ్యాంగంలోని ప్రతి పదం ఒక ఉన్నతమైన ఆశయాన్ని సూచిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిణి శైలజా మండల విద్యాశాఖ అధికారి(2)చంద్రశేఖర్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అందరివాడు అంబేద్కర్

**- మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక**

**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడని ఆయన అన్నివర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడని మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక కొనియాడారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాయుడుపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాతబస్టాండ్ సెంటర్ లో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక, ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, వైసీపీ నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా అతిగొప్ప రాజ్యాంగాన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించడం జరిగిందన్నారు. మహిళల హక్కుల కోసం, వారి చదువు కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణరెడ్డి, వైసీపీ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, చదలవాడ కుమార్, గంధవల్లి సిద్దయ్య, కౌన్సిలర్లు పాపారెడ్డి చంద్రారెడ్డి, సాధు శాంతి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు బహుమతులు ప్రదానం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో కుప్పం మండలంలోని కేజీబీవీ పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ చైర్మన్ డా.ఎం.పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.సంస్థ చైర్మన్ మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గొప్పతనాన్ని, రాజ్యాంగం గురించి విద్యార్థులకు తెలియచేసారు.ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలో గెలుపొందిన వారికి అట్టలు, జమెట్రీ బాక్సులు,పెన్స్,స్కెచ్ పెన్స్ చైర్మన్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో పాటశాల స్పెషల్ ఆఫీసర్ ప్రసన్న, ఉపాధ్యాయురాలు, సభ్యుడు ఇమ్రాన్, విద్యార్థులు పాల్గొన్నారు.



# గురువుల దీవెనలతో ఉన్నత స్థితి సాధ్యం

**- జనసేన నాయకులు యుగంధర్ పొన్న**

**కార్వేటినగరం మేజర్ న్యూస్:** గురువుల మాట విని వారి దీవెనలు పొందితే ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి చేరుకోవచ్చని గంగాధర నెల్లూరు నియోజక వర్గ జనసేన ఇన్చార్జి యుగంధర్ పేర్కొన్నారు. డీ.ఎం.పురం ఉన్నత పాఠశాల హెచ్.ఎం కేశవులు అధ్యక్షతన యుగంధర్ పొన్న ముఖ్య అతిథిగా పాఠశాల ఆవరణలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ విలువలతో కూడిన విద్య అందిస్తే సమసమాజ స్థాపన సాధ్యమన్నారు. రాజ్యాంగంలోని పౌర హక్కులు,విధులు,ఆదేశ సూత్రాలు,రాజ్యాంగ పీఠిక సామాన్యుడికి సైతం తెలియజేసే బాధ్యత విద్యావ్యవస్థ పై ఉందన్నారు.12మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 300 వంతున 3600 రూపాయలను అందించారు.విద్యార్థులకు రాజ్యాంగం ఆవశ్యకత ప్రాముఖ్యతపై వ్యాస రచన, వకృత్వ, చిత్ర లేఖనం పోటీలను నిర్వహించి వెల్ఫేర్ అసిస్టెంట్ రాజు కుమార్ బహుమతులందించారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు సరస్వతి, హరిత, మాలతి, సుమతీ, సుబ్రమణ్యం రెడ్డి, వెంకటరమణయ్య, డిల్లీబాబు, తిరుమలరాజు, రాములు, రంజిత్ కుమార్, హారిప్రకాశ్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రైతులు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**వాకాడు, మేజర్ న్యూస్:** వాకాడు మండలం లోని రైతులందరూ పంటల బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారిని దీప అన్నారు. మంగళవారం మండలంలోని రావిగుంటపాలెం, నిడి గుర్తి పంచాయతీలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వాకాడ మండలం వ్యవసాయ శాఖ అధికారిణి దీప మాట్లాడుతూ పంట పొలాల్లో వారిలో ఆకు చుట్టు పురుగు ఎక్కువగా ఉంటే నివారించడానికి కార్టెడ్ హైడ్రోక్లోరైడ్ ఒక్క ఎకరానికి 400 గ్రాములు పిసికారి చేయాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం జీవామృతం తయారుచేయు విధానం,లాభాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రాజశేఖర్, మహేష్,సుబ్రహ్మణ్యం, గంగా వేణు,రైతులు తదితరులు పాల్గొన్నారు.





## శ్మశానవాటికలో గ్రానైట్ సీటింగ్ ఏర్పాటు

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఎన్ఎస్ పేటలో మంగళవారం పుంగనూరు టిడిపి మైనార్టీ నాయకులు సయ్యద్ సుహేల్ బాషా ఆధ్వర్యంలో ఖబరస్తాన్ లో (శ్మశాన వాటికలో) గ్రానైట్ సిటింగ్‌లను ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూపెద్దలకు ఇబ్బంది కలగకుండా కూర్చువడానికి గ్రానైట్ సీటింగ్ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో అంజుమన్ కమిటి సభ్యులు మత పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** గూడూరు ప్రజా అభ్యుదయ సేవా సమితి కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజా అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు దగ్గోలు సురేంద్రబాబు మాట్లాడుతూ స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణానికి రాజ్యాంగ సభకు పట్టిన కాలం: 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు. 1947 ఆగష్టు 14 రాత్రి రాజ్యాంగ సభ సమావేశమై, కచ్చితంగా అర్ధరాత్రి సమయానికి స్వతంత్ర భారత శాసన సభగా అవతరించింది. రాజ్యాంగం రాతప్రతిని తయారు చెయ్యడం కొరకు 1947 ఆగష్టు 29 న రాజ్యాంగ సభ ఒక డ్రాఫ్ట్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ కి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షుడు.భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న సభలో ఆమోదించారు.భారత రాజ్యాంగం ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ,బలమైన కేంద్రంతో కూడిన సమాఖ్య వ్యవస్థ, ప్రాథమిక విధులు, ప్రాథమిక హక్కులు, ద్విసభా విధానం భాషలు, వెనుకబడిన సామాజిక వర్గాలుఅవసరమైనపుడు రాజ్యాంగాన్ని సవరించుకోడానికి వెసులుబాటు కలిగిస్తూ, సవరణ విధానాన్ని కూడా నిర్దేశించింది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా అభ్యుదయ సేవా సమితి ఉపాధ్యక్షులు సుశాంత్ భూషణ్ (చందు) సెక్రెటరీ షేక్ సయ్యద్ భాష, కనుపూరు రాజా, సిహెచ్ ఆంజనేయులు,వెంపులూరు ప్రసాద్ గౌడ్, ఉప్పల పెంచల గౌడ్, షేక్ రషీద్, షేక్ షఫీ,దగ్గోలు పృధ్వి, తదితరులు పాల్గొన్నారు.. కార్యక్రమంలో భాగంగా 75 వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గూడూరు జిల్లా కోర్టు ప్రాంగణం లో శ షమ్మీ పర్విన్ సుల్తానా బేగం VII ADDITIONAL DIST. JUDGE ఆధ్వర్యంలో CONSTITUTION DAY, ANTY DOWRY DAY, LAW DAYలను పురస్కరించుకొని కార్యక్రమం జరిగినది. కార్యక్రమంలో బి. రాజేష్, సీనియర్ సివిల్ జడ్జ్, బీ వి సులోచన రాణి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, పి లోకనాథం, జ్యుడీషియల్ మ్యాజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్, పి శంకరయ్య సెకండ్ క్లాస్ మ్యాజిస్ట్రేట్, లక్ష్మీ నారాయణ, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పాల్గొనిరి. రాజ్యాంగ పీఠికను చదివి అందరి చేత ప్రమాణం చేయించారు.




# టీడీపీ సీనియర్ నాయకుడు కాంతారావుకి ఎమ్మెల్యే మురళీమోహన్ నివాళి

**- స్వయంగా పాడే మోసి కాంతారావు కుటుంబాన్ని పరామర్శించిన మురళీమోహన్**



**పూతలపట్టు, మేజర్ న్యూస్:** పూతలపట్టు నియోజకవర్గం, పూతలపట్టు మండలం, పేట అగ్రహారం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు డి.కాంతారావు ఆకస్మిక మృతి పట్ల పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం మధ్యాహ్నం కాంతారావు స్వగృహం వద్దకు చేరుకున్న పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ కాంతారావు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళు అర్పించారు. భాధిత కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు. అనంతరం కాంతారావు భౌతికకాయానికి తెలుగుదేశం పార్టీ జెండా కప్పి పార్టీ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతను, విశ్వాసాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం కాంతారావు అంతిమ యాత్రలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు మురళీమోహన్ గారు స్వయంగా పాడేను మోసారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు మాట్లాడుతూ.. టిడిపి సీనియర్ నాయకుడు కాంతారావు మృతి పార్టీకి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, తన రాజకీయ జీవితంలో తెలుగుదేశం పార్టీ పట్ల ఆయన చూపిన అంకితభావం, ప్రజా సేవలు చిరస్మరణీయమని ఆయన ప్రశంసించారు. కాంతారావు కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిఎన్టియూసి కార్యదర్శి యువరాజుల నాయుడు, పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, జిల్లా అధికార ప్రతినిధి గంగారపు గోపి, కాణిపాకం మాజీ ఆలయ ఛైర్మన్ మణినాయుడు, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు హిమగిరి నాయుడు, మాజీ మండల అధ్యక్షులు చంద్రమౌళి, సీనియర్ నాయకులు బాబు రావు, చంద్రబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అనాథ శరణాలయంలో అన్నదానం



**గూడూరు, మేజర్ న్యూస్:** గూడూరు రెండవ పట్టణ పరిధిలోఉన్న అడవయ్యకాలనీలోని గాడ్ గ్రేస్ సొసైటీ నడుపుతున్న అనాథ శరణాలయంలోని నిర్భాగ్యులైన వయోవృద్ధులకు,పిల్లలకు అన్నదానం నిర్వహించారు. మంగళవారం విశ్రాంత ఉపాధ్యాయుడు నావూరి వెంకటరమణయ్య తన భార్య నావూరు వెంకటరమణమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా కుటుంభ సభ్యుల దాతృత్వంతో తల్లి జాపకార్ధం చేస్తున్న పులుసేవాకార్యక్రమాలలో భాగంగా స్థానిక బ్యూరో ఆఫ్ సోషల్ సర్వీస్ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్వచ్ఛంధసేవాసంస్థ అధ్యక్షులు, యస్సీయస్టీ అట్రాసిటి కమిటిసభ్యులు కూరపాటి రవీంద్రబాబు మాట్లాడుతూ మాకుటుంబానికి మాతృ సమానులైన అయ్యావార్మ వర్ధంతి సందర్బంగా అనాధశరణాలయానికి సాయమందించిన నావూరు వెంకటేశ్వర్లు, రాము కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజతలు తెల్పుతున్నామన్నారు. పైకార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహక పర్యవేక్షకులు భాషాజాన్ పాల్ బాస్ స్వచ్ఛంధ సేవాసంస్థ భాద్యులు విమలమ్మ నాగభూషణమ్మ లలిత లక్ష్మి హరిప్రియ బేబి విష్ణు గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# నారా రామ్మూర్తినాయుడుకి శ్రద్ధాంజలి

**- ఎంజీఎం గ్రూప్ అధినేత గుడ్లూరు మల్లికార్జున నాయుడు దంపతులు**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామమూర్తి నాయుడుకి శ్రీకాళహస్తి ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు దంపతులు మంగళవారం నారావారిపల్లిలో నారా ఇందిర. నారా గిరీష్. నారా రోహితులను కలిసి నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి చందనమాలతో అలంకరించి ఆయనకు ఇష్టమైన పండ్లు. పూలు. స్వీట్స్‌తో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా 1978 నుంచి 46 సంవత్సరాలుగా వారి కుటుంబంతో ఉన్న బంధాలు, బాంధవ్యాలు మరియు జ్ఞాపకాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు నారా చంద్రబాబునాయుడు సోదరి కనుమూరి హైమావతి,సినీ హీరో మోహన్ బాబు సోదరుడు రామచంద్ర చౌదరి,తెలుగుదేశం పార్టీ నాయకులు శాప్ చైర్మన్ రవి నాయుడు, యోగం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** నారాయణ ఇంజనీరింగ్ కళాశాల గూడూరు లో రోడ్డు నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముక్య అతిధిగా విచ్చేసిన గూడూరుఆర్. టిఓ. బిఎస్.కె. కిషోర్ మరియు కె.ప్రభాకర్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు రోడ్డు నిబంధనల గురించీ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో 350 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా కళాశాల డైరెక్టర్




డా.దత్తాత్రేయ శర్మ, ప్రిన్సిపాల్ డా.వి. రవిప్రసాద్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమా లు ద్వారా విద్యార్థులకు రోడ్డు నిబంధనలపై ఒక మంచి అవగాహన కలుగుతుందని తెలియజేసారు.ఆర్. టి. ఓ. బి.ఎస్.కె. కిషోర్ మాట్లాడుతూ అందరూ ట్రిపుల్ రైడింగ్‌కు దూరంగా ఉండాలి, ర్యాష్, నిర్లక్ష్యంగా డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలి. పాదచారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, నెమ్మదిగా మరియు జాగ్రత్తగా రైడ్/డ్రైవ్ చేయాలి. ద్విచక్ర వాహనాలు నడపడానికి హెల్మెట్ ధరించడం తప్పనిసరి, ఇది భద్రతలో ముఖ్యమైన భాగం, తీవ్రమైన గాయాలను నివారించడంలో సహాయపడుతుంది అని తెలియజేసారు. కె.ప్రభాకర్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ లైసెన్స్ దరఖాస్తుదారు నాన్-గేర్డ్ వాహనానికి కనీసం 16 సంవత్సరాలు , గేర్ ఉన్న వాహనానికి 18 సంవత్సరాల వయస్సు ఉండాలి. కళాశాల బోధన తరగతులు తప్పిపోకుండా ఉండేందుకు విద్యార్థులకు 15 నిమిషాల్లో ఎల్ఎల్ఆర్‌ని పొందడానికి మేము సహాయం చేస్తాము అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్ అధికారి కోటేశ్వర్ రావు , కొండారెడ్డి, అధ్యాపక అద్యపకేతర బృందం, వాలంటీర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ కాపు సంఘ అధ్యక్షుడుగా విజయ బాబు



**ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్ :** జాతీయ కాపు సంఘ చిత్తూరు జిల్లా పార్లమెం టరీ అధ్యక్షుడుగా కొత్తపల్లి మాజీ సర్పంచ్ అల్లాల విజయబాబు ని నియ మిం చినట్లు జాతీయ కాపు సంఘ వ్యవస్థాపకులు మరియు అధ్యక్షులు కర్ణ మురళీకృష్ణ నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంద ర్భంగా జాతీయ కాపు సంఘ చిత్తూరు పార్లమెంటరీ కాపు సంఘ అధ్యక్షుడు విజయబాబు మాట్లాడుతూ తాను గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో గతంలో వివిధ స్థాయిలలో కాపు సంఘానికి చేసిన సేవలను గుర్తించి నేడు చిత్తూరు పార్లమెంటరీ కాపు సంఘ అధ్యక్షుడిగా నియమించినందు కు జాతీయ కాపు సంఘ వ్యవస్థాపకులు మరియు అధ్యక్షులకు కరుణ మురళీకృష్ణ నాయుడుకి జాతీయ కాపు సంఘ ప్రచార కార్యదర్శి గోపి రాయల్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే జిల్లా పార్లమెంటరీ లో ఉన్న కాపు కాపుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, అందుబాటులో ఉంటానని అన్నారు. కాపు లందురు ఐక్యంగా ఉండాలని సమస్యల పరిష్కారం కోసం కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలం దిగువ సాంబయ్యపాళెం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కయ్యూరు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదించబడి 75 సంవత్సరాలు పూర్తయ్యిందన్నారు. ఈ రాజ్యాంగం ద్వారా సర్వ సత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్రంగా ప్రకటించుకున్నామన్నారు. భారత పౌరునిగా ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలను గౌరవించాలన్నారు. అనంతరం పిల్లలచేత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల తో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# గౌతమ్ అదానీని అరెస్టు చేయాలి.. విద్యుత్ ఒప్పందాలు రద్దు చేయాలి

**-సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగ రావు**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** అదానిని తక్షణమే అరెస్ట్ చేయాలని,ఆయనపై సిబిఐ,ఈడి దర్యాప్తు జరిపించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు పిలుపునిచ్చారు. మంగళవారం తిరుపతి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద కేంద్ర కార్మిక సంఘాలు రైతు సంఘాల ఆధ్వర్యంలో 530 జిల్లాలలో ధర్నాలో భాగంగా తిరుపతి కలెక్టరేట్ కార్యాలయం వద్ద పెద్ద సంఖ్యలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ..ప్రధాని నరేంద్ర మోడీకి ప్రియమైన మిత్రుడైన గౌతం అదా నీ అరెస్టు చేయాలని ఆయన చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో గౌతమ్ అదాని విద్యుత్ ఒప్పందాలు చేసుకునే రాష్ట్రాలకు లంచాల రూపంలో కోట్లాది రూపాయలు నిధులు ఇచ్చారని అమెరికాలో అవినీతి బట్టలు చేశారని గుర్తు చేశారు. అవినీతిలో భాగస్వామిగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దీనిపై స్పందించాలన్నారు. ఆయన కూడా అవినీతిలో కూరుకుపోయారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం దీనిపై స్పందించకుండా మోడీకి భయపడి మాట్లాడకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి,ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.హేమలత సిఐటియు జిల్లా నాయకులు జి. బాలసుబ్రమణ్యం, హేమలత,ఆర్.లక్ష్మి, ఎస్ జయచంద్ర,టి.సుబ్రమణ్యం,ఐద్వా జిల్లా కార్యదర్శి పి.సాయి లక్ష్మి,రైతు సంఘాల సమాఖ్య నాయకుడు మాంగాటి గోపాల్ రెడ్డి,ఏఐటియుసి



జిల్లా నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి,ఏపీ రైతు సంఘం నాయకుడు రామానాయుడు,సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి,ఐఎఫ్టియు కార్మిక సంఘం నాయకుడు వెంకటరత్నం,జిల్లా నలుమూల నుంచి వివిధ రంగాల్లో ఉన్న కార్మిక సంఘాల నాయకులు, రైతు నాయకులు హాజరయ్యారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కార్మికులు పేదల అభ్యున్నతి గురించి పట్టించుకోవడం లేదన్నారు కార్మికులు కనీసం 26,000 వేతనం ఇవ్వకుండా వారిని పెట్టి చాకిరి చేయిస్తున్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా కార్పొరేట్ కంపెనీలకు ఈ ప్రభుత్వాలు దాసోహమయ్యారని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటు కన్నా కాకుండా గత కొన్ని సమస్యలకు పోరాటం చేయడం వల్లే ప్లాంటు ఉందని గుర్తు చేశారు. విశాఖపట్నం అభ్యున్నతికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించడం లేదని, కార్మికుల పోరాటాలతోనే ఇది సాధ్యం అవుతుందని గుర్తు చేశారు. అంగన్వాడి మధ్యాహ్న భోజన పథకము స్కీం వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.



# రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలి

**గూడూరు, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగం ఆవిర్భావం,రాజ్యాంగంలో పొందుపరచిన అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్గి ఉండాలని గూడూరు ఎస్ కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం
స్థానిక ఎస్ కే ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేడు మనము అనుభవిస్తున్న ప్రజాస్వామ్యం భారత రాజ్యాంగ ఫలితమని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సమ సమాజ స్థాపన నిర్మాణం ప్రారంభించారని కొనియాడారు. రాజ్యాంగ రచన విశిష్టతను తెలియజేసి నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు రాజ్యాంగ ప్రవేశికను పఠించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వై శ్రీనివాసులు, రవి రాజు , అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఎస్. కె.ఆర్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు బెంగుళూరు కి చెందిన ఇంట్రన్జ్ లెర్న్ సంస్థ ప్రతినిధులు ఇంటర్న్ షిప్ పై అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకుని , జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు , కంప్యూటర్ అధ్యాపకులు మైమూన్, లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రపంచ ఒబేసిటీ (స్థూల కాయం) డే సందర్భంగా మంగళవారం రెడ్డి%ు%రెడ్డి కాలనీలోని శ్రీసాయి సుధా మల్టీ స్పెషలిటీ హాస్పిటల్స్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు డాక్టర్ సుకుమార్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ సుకుమార్ దేశంలో అధికంగా ఒబిసిటీ వారితో రోగులకు ఎముకలలో కాల్షియం తగ్గి ఆస్టియో ఆర్థరైటిస్ బారినపడి నడవడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. దీనికి కారణం ముఖ్యంగా బాడీ మాస్ ఇండెక్స్ పెరగడం వల్ల ఈ సమస్య బారిన పడుతున్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి పరీక్ష చేసుకున్నట్లయితే డాక్టర్ సలహా మేరకు ముఖ్యంగా ఆహారంలో కార్బోహైడ్రేట్ తక్కువ ఉండే ఆహారం తీసుకుని, నూనె, కొవ్వు పదార్థాలు తగ్గించి ఆహారాన్ని తీసుకుంటూ క్రమం తప్పకుండా వ్యాయామం చేసి స్థూలకాయాన్ని తగించు కోవడం సులభతరం అవుతుందని తెలిపారు. డాక్టర్ సుబ్బా నాయుడు మాట్లాడుతూ చాలామంది స్థూల కాయం రోగుల్లో మోకాళ్ళ నొప్పున బారిన పడి నడవలేని స్థితిలో ఇబ్బందులు పడుతున్నారు. మోకాళ్ళ కీళ్ల మార్పిడి ఆపరేషన్ చేసుకోవాలంటే వ్యాయామం చాలామంది ప్రజలలో అపోహలు ఉన్నాయిన్నారు. డాక్టర్ను సంప్రదించి ఎక్సే పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఇపుడున్న టెక్నాలజీ బట్టి ఇన్ఫెక్షన్ ఛాన్సెస్ తక్కువగా ఉంది, ఒకసారి మోకాళ్ళ కీళ్ళ మార్పిడి ఆపరేషన్ చేసుకొనట్లయితే నడవడానికి చాలా సులభతరం అవుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ భరత్, డాక్టర్ హిమబిందు, డాక్టర్ సునీత, సురేంద్ర,సుజాత, శ్రీనివాస్, మహేష్, సోమశేఖర్, శేఖర్ రాజు, నవీన్, ప్రవీణ్, కమల్, దేవ, నరేంద్ర పాల్గొన్నారు. పట్టణం లోని పాత బస్టాండ్ తోపుడు బండ్లు ఆధ్వర్యంలో బల్లి శాంతి, బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు నాశిన భాస్కర్ గౌడ్ , చాన్ భాష , మాతమ్మ , శివ తదితరులు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అలంకరించి నివాళులు అర్పించారు. మన భారత పౌరులు అందరికీ ఓటు హక్కు కలిపించి ప్రజల చేత ప్రజల కొరకు ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే పాలన అందించాలని, హక్కులు భాద్యతలు పరిష్కార మార్గాలు చూపిన రాజ్యాంగాని గౌరవించాలని , రాజ్యాంగ%శీ% ఎంత ఉన్నత మైన దాని అమలు చేసే పాలకులు ఉన్నతులు కాకపోతే అది ఒక చేత్త రాజ్యంగంగా నిరూపించబడుతుంది . అంబేద్కర్ మాటలు పాలకులు దృష్టిలో ఉంచుకోవాలని ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ తెలిపారు.




# ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పాకనాటి హరికృష్ణ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్సిటీ ప్రధాన ద్వారం వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఉపకులపతి అప్పారావు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణం జరిగి నేటికీ 75 వసంతాలు పూర్తయిందని, భారత సమగ్రతకు రాజ్యాంగాన్ని రచించి బిఆర్ అంబేద్కర్ ప్రతి భారతీయులలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. అలాగే ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించి వర్సిటీ కోఆర్డినేటర్లు ఆచార్య దామోదరం, డాక్టర్ పాకనాటి హరికృష్ణ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని కమిటీ భారతదేశ సొంత రాజ్యాంగం రచించి నవంబర్ 26,1949న దేశానికి అందించారన్నారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి దాని వివరాలు, దాని ద్వారా లభించే ఫలాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ప్రిన్సిపాల్ ఆచార్య నరసింహులు, ఆచార్య సుధాకర్ బాబు, వర్సిటీ ఇంజనీర్ తాండవ కృష్ణ, వర్సిటీ ఎస్సీ, ఎస్టీ విద్యార్థి-పరిశోధకుల సంఘం అధ్యక్షుడు బివిఎఫ్ మురళి, వర్సిటీ కళాశాలల




ప్రోగ్రాం ఆఫీసర్లు డా.రమేష్ బాబు, డా.శ్రీనివాస్ నాయక్, ఎస్వి ఆర్ట్స్ కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ డా.మునీంద్ర, మదరాశి భారతి, ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌడేపల్లి యందు ఈరోజు ఘనంగా రాజ్యాంగ దినోత్సవం ను నిర్వహించారు ఇందులో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు వకృత్వపు పోటీలను డ్రాయింగ్ పోటీలను నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గౌరవనీయులు రామకృష్ణ ప్రసంగిస్తూ నేడు మనము అనుభవిస్తున్నటువంటి ఈ స్వేచ్ఛ జీవితాలకు కారణం మన భారత రాజ్యాంగమే అని తెలియజేశారు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ప్రసంగిస్తూ భారత ప్రధాని గౌరవనీయులు నరేంద్ర మోడీ గారి ఆదేశానుసారం 2015 నుండి భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుచున్నామని దీనికి ప్రధాన కారణం భారతదేశ రాజ్యాంగ పితామహుడు గౌరవనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 వ జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని స్మరిస్తూ నరేంద్ర మోడీ భారత రాజ్యాంగ దినోత్సవం జరపాలని ఆదేశించడం జరిగింది కావున మనం 2015 నుండి ప్రతి సంవత్సరము నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుచున్నామని తెలియజేశారు రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను మనము అనుభవిస్తున్న స్వేచ్ఛలను చట్టాలను న్యాయాలను హక్కులకు విధులకు మన భారత దేశ రాజ్యాంగమే కారణమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు మురళి ఈశ్వర్ అమర్నాథ్ రెడ్డి రమణప్ప మధుసూదన్ రెడ్డి శ్రీనివాసులు త్రిలోక్ నాథ్ రెడ్డి పరిమళ సుమిత్ర విజయలక్ష్మి పాల్గొన్నారు.





## విద్య తోనే ఆర్థిక, సామాజిక స్థితి గతుల మార్పు

**: స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్**

**- విద్యా వ్యవస్థ ను బలోపేతం చేసేందుకు చర్యలు**

**- రానున్న భవిష్యత్ తరాలను ఉత్తమంగా తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం**

**గుడిపల్లి, మేజర్ న్యూస్:** రానున్న భవిష్యత్ తరాలను ఉత్తమంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర అని ఆంధ్ర ప్రదేశ్ పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ విజయ రామ రాజు పేర్కొన్నారు. మంగళవారం కుప్పం నియోజక వర్గం గుడుపల్లి అగస్త్య ఫౌండేషన్ ఆడిటోరియంలో సమగ్ర శిక్ష, ఎస్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ మ్యానేజ్మెంట్ అండ్ ట్రైనింగ్ ద్వారా స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆధ్వర్యం లో ఎంఈఓ లకు, ప్రధానోపాధ్యాయులకు నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు వారం రోజుల పాటు జరుగుతున్న శిక్షణా కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ రామరాజు విచ్చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ మాట్లాడుతూ రేపటి తరానికి ఉత్తమ భవిష్యత్తు ఇచ్చేలా విద్యార్థులకు ఉత్తమమైన విలువలతో కూడిన బోధన అందించాలన్నారు. విద్యార్థులను సన్మార్గంలో నడిపేలా ప్రాథమిక విద్యా దశ నుండి నైతిక విలువలతో కూడిన విద్య ను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతూ అందుకు అనుగుణంగా ప్రణాళికను సిద్ధం చేయడం జరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 7 అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లు నిర్వహించాలన్నారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లలో విద్యార్థుల తల్లిదండ్రులు తప్పక హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు పాఠశాలల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ను పెంచడమే ముఖ్య మన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకొనేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులను సరియైన రీతిలో నడిపించేలా నాయకత్వ లక్షణాలను కలిగి ఉండాలన్నారు. విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేలా బోధనా విధానాలు ఉండాలన్నారు. విద్యను నేర్చుకునే క్రమంలో విద్యార్థులు పొరపాట్లు చేస్తే నిరుత్సాహపరచడం, కఠినంగా శిక్షించడం చేయకుండా అర్థమయ్యేలా చెప్పి సరిదిద్దాలన్నారు. విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను తల్లిదండ్రులకు అందించాలన్నారు. విద్యతోనే ఆర్థిక, సామాజిక స్థితి గతుల మార్పు ఉంటుందన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ ఆర్జేడి శామ్యూల్, డిఈఓ వరలక్ష్మి, సమగ్రశిక్ష ఏపిసి వెంకట్రమణారెడ్డి, కుప్పం ఆర్డిఓ శ్రీనివాస రాజు, చిత్తూరు డి వై ఈ ఓ చంద్ర శేఖర్, జి సి ఈ ఓ ఇంద్రాణి, అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ చెందిన ప్రతినిధులు-క్యాంపస్ హెడ్ సురేష్, ప్రాజెక్ట్ ఆఫీసర్ పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు ఉండాలి-కేంద్ర బృందం



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు విధిగా ఉండాలని మిషన్ జాతీయ ఎక్స్పర్ట్‌గా నియమించబడిన ప్రదీప్ కుమార్ అన్నారు. మంగళవారం వెదురుకుప్పం మండలం ఇనాం కొత్తూరు పంచాయతీలో భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా చేపట్టిన జలజీవన్ మిషన్ పనితీరును సుశీల్ కుమార్ చేబేల ఆధ్వర్యంలో పర్యవేక్షించారు. గ్రామాల్లో ఎస్ బి ఎం కింద చేపట్టిన కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ మరియు జలజీవన్ మిషన్ యొక్క అమలు, పనితీరును పర్యవేక్షించారు. జల జీవన్ మిషన్ ద్వారా అందరికీ తాగునీటి సదుపాయం కల్పించాలని, ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు ఉండాలని, అవి తప్పకుండా వినియోగంలో ఉండాలని సూచించారు. అనంతరం కార్వేటినగరం మండలం లోని కోటార్ వేడు పంచాయతీ, ఎస్ఆర్ పురం మండలంలోని పుల్లూరు పంచాయతీలను సందర్శించారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరేంద్ర కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సతీష్ కుమార్, ఏఈలు గిరీష్, కుమార్, గాయత్రి, సర్పంచులు శిలా రాణి, భవ్య శ్రీ, మమత లు పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ



చౌడేపల్లి(మేజర్ న్యూస్): మండలం లోని తాహశిల్దార్ కార్యాలయం, చారాల సచివాలయం, చారాల సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ ఆద్వర్యం లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఐతే ఈ సందర్భంగా తాహశిల్దార్ కార్యాలయం లో ప్రపంచమేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూజలు నిర్వహించి నివాళ్ళు అర్పించారు. అలాగే చారాల సచివాలయం లో గ్రామపంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి ఆద్వర్యం లో భారత రాజ్యాంగ ప్రతిజ్ఞను చేయడం జరిగింది, అలాగే సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ కార్యాలయం లో బాబాసాహేబ్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళ్ళు అర్పించారు.

## కుటుంబ సమేతంగా చూడగల చిత్రం దేవకీ నందన వాసు దేవ

**- దేవకీ నందన వాసుదేవ చిత్రం రిలీజ్ సందర్భంగా కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి గల్లా అరుణ**

**-చిత్తూరు రాఘవ థియేటర్ నందు టిడిపి నాయకులు కార్యకర్తలలు గల్లా అభిమానులతో కలిసి వీక్షించిన మాజీ మంత్రి గల్లా అరుణకుమారి**

**- సనాతన ధర్మం, మాతృ ప్రేమ ను పెంపొందించే విధంగా చిత్రంను చక్కగా చిత్రీకరించారు**

**- చిన్నపిల్లల నుంచి పెద్దలు వరకు చూడదగిన కుటుంబ కథ చిత్రం**

**- మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి**



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** కుటుంబ సమేతంగా వీక్షించ గలిగిన చిత్రం, సనాతన ధర్మం, మాతృ ప్రేమను తెలియజేసే విధంగా దేవకీ నందన వాసుదేవ చిత్రం ను నిర్మించడం జరిగిందని మాజీ మంత్రి గల్లా అరుణకుమారి అన్నారు .. చిత్తూరు రాఘవ థియేటర్లో ప్రదర్శింపబడుతున్న తన మనవడు గల్లా అశోక్ నటించిన దేవకి నందన వాసుదేవ చిత్రాన్ని మాజీ మంత్రి గల్లా అరుణకుమారి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి తిలకించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా సనాతన ధర్మాన్ని.. మాతృ ప్రేమను మరింతగా పెంపొందించే విధంగా చిత్రాన్ని తీయడం జరిగిందని తెలిపారు ఈ చిత్రంలో తల్లి ప్రేమతో పాటు హాస్యం , వినోదం ,సంగీతం ఫైట్స్ . ఇతర సన్నివేశలను బాగా తీయడం జరిగిందని తెలిపారు... నేను ఇప్పటికే రెండుసార్లు చూడడం జరిగిందని ఈ చిత్రం అందర్నీ ఆకట్టుకుంటున్నదని పేర్కొన్నారు.. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు సైతం చూడదగిన కుటుంబ కథ చిత్రం తెలిపారు.. తన మనవడు యువ హీరో అశోక్ ఎంతో కష్టపడి నటిచ్చిన సినిమాని అందరు ఆదరించాలని కోరారు.. సినిమా విజయవంతంగా ప్రదర్శిస్తుండడంతో సినిమా థియేటర్ వద్ద భారీ కేక్ ను కట్ చేసి తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు గల్లా అభిమానులకు ఆమె పంచిపెట్టి ఆనందాన్ని పంచుకున్నారు.. ఈ కార్యక్రమంలో చుడా చైర్ పర్సన్ కటారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎంపీదుర్గా రామకృష్ణ , చిట్టిబాబు, మోహన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పంటల బీమా పథకంను సద్వినియోగం చేసుకోవాలి

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** రైతులు రబీ సీజన్ కు సంబంధించి పంటల భీమా పథకమును సద్వినియోగం చేసుకోవాలని రొంపిచెర్ల రైతు సేవ కేంద్రం వ్యవసాయ సహాయకులు వెంకటరమణ నాయక్ తెలిపారు. రొంపిచెర్ల-2 రైతు సేవా కేంద్రం పరిధిలోని, బోడిపాటి వారి పల్లె పంచాయతీలో రబీ సీజన్ లో సాగుచేసిన వేరుశనగ పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యవసాయ అధికారిని సుధారాణి ఆదేశాల మేరకు రైతుల వ్యవసాయ పంటలను సందర్శించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ, వరి సాగు చేసే రైతులు ఖచ్చితంగా భీమా చేయించుకోవాలని కోరారు. బ్యాంకులలో వరి, వేరుశనగ పంటపై క్రాప్ లోను తీసుకున్న రైతులకు నేరుగా బ్యాంకులే భీమా చెల్లించడం



జరుగుతుందన్నారు. క్రాప్ లోన్స్ లేని రైతులు వరి, వేరుశనగ పంటలు సాగు చేసినట్లయితే రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి వారి దగ్గర పంటలు వేసినట్లుగా క్రాప్ సోన్ సర్టిఫికెట్ తీసుకొని సీఎస్సీ సెంటర్లు, గ్రామ సచివాలయాల్లో పనిచేసే డిజిటల్ అసిస్టెంట్లను కలవాలన్నారు. సర్టిఫికెట్ లతో పాటు భూమి పాసు బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు బుక్ నకలును ఫోన్ నెంబర్ ను తీసుకొని వెళ్ళాలని కోరారు. వరికి ఒక ఎకరానికి రైతు వాటాగా రూ.84 చెల్లించాలన్నారు. వేరుశనగ పంటకు ఎకరానికి రూ.60 రూపాయలు చెల్లించాలని అన్నారు. వరి పంటకు చివరి తేదీ ఈ ఏడాది 31 అని, వేరుశనగ పంటకు డిసెంబర్ నెల 15వ తేదీన ఆఖరు తెదీగా నిర్ణయించారని తెలియజేశారు. ఈ భీమా పంట దిగుబడి ఆధారంగా చెల్లించ బడుతుందని అన్నారు. కావున పంటలు సాగు చేసే ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా వేరుశనగ పంట మంచి దిగుబడి రావడానికి ఎకరాకు 200 కేజీల జిప్సంను త్రవ్వే ముందు చాళ్లలో వేసి త్రవ్వుకోవాలని తెలియజేశారు. సాగు చేసిన ప్రతి పంటను రైతు సేవా కేంద్ర సిబ్బంది ద్వారా పంట నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ హక్కును ప్రతి ఒక్కరు గౌరవించాలి

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** 75వ భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం పెనుమూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నీలకంఠేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజ్యాంగం మనకు కల్పించినటువంటి హక్కులు విధులను మనము గౌరవించాలి ఆయన పేర్కొన్నారు. భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా రాజ్యాంగం పట్ల గౌరవాన్ని పెంపొందించాలని ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేపట్టారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ కె .బాలసుబ్రమణ్యం రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 2 సంవత్సరాలు 11 నెలలు 18 రోజులు సమయం పట్టింది విద్యార్థులు కూడా బాగా చదువుకొని ఉన్నతమైన ఆశయాలు లక్ష్యాలు పెట్టుకోవాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ నిజాయితీ మంచి ఆలోచనలు కలిగి ఉండాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గురువులను పెద్దలను తల్లిదండ్రులను గౌరవిస్తే సమాజంలో మంచి పేరు గౌరవం, విలువల కలిగిన సమాజం ఏర్పడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు నిర్వహించిన వ్యాసరచన వకృత పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చంద్రబాబు, శారదా, మురుగన్ ఉమాపతి ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం 75 వ భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ఎంపీడీవో అన్నపూర్ణ రావు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అన్నపూర్ణరావు మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల తో పాటు అందరి భవిష్యత్తుకై, రాజ్యాంగాన్ని రచించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో శ్రీనివాసరావు, ఈవో పి ఆర్ డి ఉమామహేశ్వరావు, ఏపీవో విజయ, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.